Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor: S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, MONDAY, 5-10-42 * No. 172

రెండవరంగం ఆవశ్యకత: స్టాలిను అభిప్రాయము

బ్రిటను వైఖరి అసంతృప్తికరముగ నున్నది

మహాసభాకార్యవిధానంలో మార్పుకలుగవలెనని ఒకపక్షం కోరిక

ఢిల్లీలో హిందూమహాసభ కార్యసంఘ సమావేశం వివరాలు

చైనానాయకులు సావర్కరుతో సంప్రదించుట

న్యూఢిల్లీ, అక్టోబర్ 4:—

హిందూమహాసభ కార్యవర్గమువారు నేడు చర్చలు సాగించిరి.

సాముదాయక జరిమానాలు

సాముదాయక జరిమానాలు విధించుట వల్ల హిందువుల క్షేమమున కెట్లు భంగము గలుగుచున్నది వివరముగా చాలా రాష్ట్రముల ప్రతినిధులు తెలిపిరని తెలియుచున్నది. అల్లరుల నడంచుటకు ప్రభుత్వమువారు గైకొనుచున్న యితర చర్యలవల్ల గూడ హిందువుల కెట్లు నష్టము కలుగుచున్నదో వారు తెలిపిరి.

వర్కింగ్ ప్రెసిడెంటు డా॥ ముఖర్జి గారు రాగాసే, రేపు మహాసభ ప్రత్యేకోపసంఘమువారి నివేదిక, కార్యవర్గంవారి తీర్మానములు ప్రకటింపబడునని తెలియుచున్నది.

కార్యవిధానం మార్చవలెనను సూచన

భారతదేశమునకు, బ్రిటెనుకును ఒడంబడికకు దుర్చుటకు హిందూమహాసభవారు గావించుచున్న ప్రయత్నములకు బ్రిటిషుప్రభుత్వప్రతినిధులు అవసరమైనంత ఆదరణభావము తెలుపక పోవుటచే ప్రస్తుత కార్యక్రమమును మార్చవలెనని హిందూమహాసభలో ఒక పక్షవారు అభిప్రాయము తెలుపుచున్నారు.

'ఆత్మగౌరవముకల భారతజాతి నిక మీద అణచివేయ వీలులేదని బ్రిటనుకును, బ్రిటనుమిత్రులకును తెలియునట్లు చేయవలె యున్నారు. చీనావారు వున్నంతలో యుద్ధసామగ్రినంతను మిత్రరాజ్యాల సంకల్ప సిద్ధికొరకు వుపయోగిస్తూవున్నారు. చీనా, ఇండియాదేశాలమధ్య సంబంధ బాంధవ్యాలు ఇప్పుడున్నంత నక్కగా ఇదివరకెన్నడు గానీ లేవు. రెండుదేశాలవారికీ ఈ అనుబంధం, ఈ సహకారం ఎక్కువ కావలెననీ వుభయులూ ఆశిస్తున్నారు. ఉభయదేశాలవారున్నూ ప్రభుత్వప్రతినిధులను నియమించు పద్ధతివల్ల ఇది ఎక్కువగా చేకూరునని ఆశిస్తున్నాను. ఒకదేశపు విద్యార్థులూ ఉపాధ్యాయులూ నాయకులూ ఒకదేశానికి వస్తూ పోతూ వుండటంకూడా ఈ సహకార భావాన్ని వృద్ధిజేస్తుంది. చీనాప్రభుత్వంవారు, చీనాప్రజలు నాయెడ ఎంతో ఆదరణను కనబరచారు. చీనావారు నన్ను తమలో ఒకరినిగా చూచారు" అనిరి.

సర్ మహమ్మద్ గారు నేడు ఢిల్లీకి బయలుదేరారు. ఈ రాయబారానంతరం ఫెడరల్ కోర్టులో చేరుతారు.

చైనాప్రతినిధితో సావర్కరు సంభాషణ

న్యూఢిల్లీ, అక్టోబరు 4:—

భారతదేశములో నున్న చీనా సైన్య విదేశాంగశాఖ డైరెక్టరగు మేజర్ జనరల్ చియోగారును, చైనావిద్యామంత్రివర్గ ప్రతినిధియగు సి. పి. చయాంగ్ గారును నిన్న సాయంత్రము హిందూ మహాసభాధ్యక్షుడగు శ్రీ వి. డి. సావర్కరుగారిని దర్శించి ఇండియా-చీనా సంబంధముల విషయమై సంభాషించిరి. ఈ సంభాషణల విషయమై సావర్కరుగారు ఒక పత్రికా ప్రతినిధితో నిట్లుచెప్పిరి:—

భారతదేశమునకు వచ్చిన చైనీస్ ముస్లిం రాయబారవర్గ కార్యక్రమమును గూర్చి నేను నాతో మాట్లాడవచ్చిన చైనాఅధికారులకు తెలిపితిని. చైనా మహమ్మదీయులు తమ ప్రత్యేకవ్యక్తిత్వమును చెడకుండ కాపాడుకొనుచుండిరనియు, ఇస్లామిక్ జాతీయత్వమునందు భారతమహమ్మదీయులకెంతగా భిమానము కలదో అంతఅభిమానము చైనా మహమ్మదీయులకుగూడ కలదని సదరు రాయబారవర్గ నాయకులు డా॥ పూగారు గావించియుండిన ప్రకటనను ముఖ్యముగ నేను ఈ అధికారుల గమనమునకు తెచ్చితిని. మహమ్మదీయదేశముల నన్నిటిని ఒక ఖండముగా చేయు ప్రయత్నమునందు చైనా మహమ్మదీయులు తోడ్పడెదరని చెప్పుటచేత భారతమహమ్మదీయులకు ప్రోత్సాహము కలిగెనని నేను వారితో చెప్పితిని. నేను చెప్పినదానికి చీనా అధికారులు ఆశ్చర్యము వెలిబుచ్చి, దానిని జాగ్రత్తగా వ్రాసికొనిరి.

మహాసభనాయకులకు చైనావారు స్వాగతమిచ్చెదరు

హిందూమహాసభా ప్రతినిధు లెవ్వరైనను చైనా వెళ్లుచో చీనాప్రజలును, ప్రభుత్వమువారును వారికి హృదయపూర్వక మగు ఆహ్వాన మొసంగెదరని చియోగారు, చయాంగారలు సవర్కారుగారితో చెప్పిరి.

(అ. ప్రె.)

ఇండియా సమస్య

వాషింగ్టన్ అధికారుల మౌనం

వాషింగ్టన్, అక్టోబరు 4:—

భారతసమస్యనుగురించి పత్రికలలో చర్చ జరుగుతున్నప్పటికి భారతసమస్యను పరిష్కరించటానికి ఇతరులు జోక్యంకలగజేసుకొనవలెనను విషయమై అధికారులలో ఏమాత్రం వుత్సాహం కనిపించటంలేదు. సం. రా. అధికారులు ఈవిషయమై మౌనం వహించే వున్నారు. మిత్రరాజ్యాల క్షేమం కోసం, యుద్ధజట్టు అధ్యక్షులున్నూ, ఛాంగ్ కై షేక్ యున్నూ మధ్యవర్తులుగా ఏర్పడవలె నని కొందరుప్రముఖులు చేసిన సూచనకు అధ్యక్షులు సుముఖులై వున్నట్టు ఇంతవర కేమీ సూచనలు లేవు.

ఫెనీలో బందిపోటు

ఫెన, అక్టోబరు 3:—

మొన్నరాత్రి యిక్కడ ఎస్. యి. సన్యాలుదర్శరవున్న కౌనుంగోల యింట్లో 12 మంది బందిపోటు దొంగలు చొరబడ్డారు. ఇతరులు ఆ యింటివారికి సహాయము చేయకుండా వారు బయట కాపాలావుంచి దోపిడిచేశారు. ఆ యింటివారిలో ఒకనికి బలమైన గాయాలు తగిలాయి.

(అ. ప్రె.)

ప్రస్తుత పరిస్థితులలో ప్రధాన విషయము

మిత్రమండలితగినంత సహాయంచేయుట లేదను ఆరోపణ

రష్యాప్రతిఘటనశక్తి కొరతవడలేదను సూచన

మాస్కో, అక్టోబరు 4:—

రెండోరంగంగూర్చి ఒకఅమెరికా పత్రికాప్రతినిధి వ్రాసి పంపిన ప్రశ్నలకు ప్రత్యుత్తర మంపుచు ప్రస్తుతపరిస్థితులలో రష్యావారి దృష్టియందు రెండోరంగం ఏర్పాటుచేయడం అతిప్రధాన మగు విషయ మను అభిప్రాయం సాలినుగారు తెలిపిరి..

మిత్రమండలి సహాయము

మిత్రమండలివారి సహాయము ఎంతవరకు సహాయభూతముగ నున్నదను ప్రశ్నకు స్టాలినుగారిట్లు ప్రత్యుత్తర మిచ్చిరి:—

సోవియటుప్రజలు అక్షరాజ్యం ముఖ్య సేనల ధాటిని ప్రతిఘటించుచు మిత్రమండలికి గొప్ప సహాయము చేయుచున్నారు. రష్యాప్రజలు మిత్రమండలికి ఈ విధమున గావించుచున్న సహాయముతో మిత్రమండలి రష్యాకు గావించుచున్న సహాయమును పోల్చిచూచిన ఈ సహాయముకార్య సిద్ధికి సహాయభూతముగ లేదని చెప్పవలసియున్నది.

రష్యా ప్రతిఘటన శక్తి

రష్యా ప్రతిఘటన శక్తినిగూర్చి అడుగబడిన ప్రశ్నకు స్టాలినుగారీ క్రింది విధమున ప్రత్యుత్తర మొసగిరి:— ప్రపంచములో తమ ఆధిక్యతను సంపాదించుటకై ఫాసిస్టు రాజ్యముల కున్న శక్తి కన్న ఇట్టి ప్రయత్నములను ప్రతిఘటించుటకు రష్యా ప్రజలకు గల శక్తి ఎంతమాత్రము తగ్గలేదు.

జోసఫు స్టాలిను అను సంతకముతో ఈ ప్రత్యుత్తరములు పంపబడినవి.



పత్రికలపై నిర్బంధములు

తొలగింపవలెనని ప్రభుత్వమునకు కోరిక

బొంబాయిలో అ. భా. పత్రికాసంపాదకుల స్థాయి సంఘసభ

నేడు తిరిగి చర్చలు సాగించెను.

రేపు 11-30 గంటలకు సమావేశము పత్రికాసంపాదకుల మహాసభయెదుట నుంచవలసిన తీర్మానములను సభవారు ఆమోదించిరి:—

సభవారు చర్చించిన ముఖ్య తీర్మానము, ఇటీవల కేంద్ర, రాష్ట్రీయప్రభుత్వములవారు పత్రికలపై విధించిన నిర్బంధములవల్ల యేర్పడుచున్న యిబ్బందులకు సంబంధించి యున్నది. ఈ నిర్బంధములను తొలగింపవలె నని తీర్మానములో కలదు. పత్రికలలో ప్రచురింపక పూర్వమే వార్తలను సంపాదకుల సలహాతో పరిశీలించు పద్ధతిని గూడ తొలగింపవలెనని తీర్మానము కోరుచున్నది. ఈ పద్ధతిని ఢిల్లీలో జరిగియుండిన సభలో స్థాయిసంఘమువా రంగీకరించియుండిరి.

సభలో ప్రధాన తీర్మానము చర్చింపబడిన సమయమున ఇండియా ప్రభుత్వము వారి ప్రధాన ప్రెస్ అడ్వయిజరు బి. జే. కిర్బనర్ గారు ప్రత్యేకాహ్వానముపై సభలో నుండిరి.

కిర్బనర్‌గారు ఢిల్లీ వెళ్లిపోయిరి

బొంబాయి, అక్టోబరు 4: —

ఇండియాప్రభుత్వమువారి ప్రధానప్రెస్ అడ్వయిజరు కిర్బనర్ గారు నేటి రాత్రి ఫ్రాంటియర్ మెయిలులో ఢిల్లీ బయలుదేరి వెళ్లిరి.

(అ. ప్రె.)

శత్రుదేశాల రేడియో వార్తలు

విని వెల్లడిచేసినందులకు 5 సంవత్సరాల శిక్ష

ముజఫరుపూరు, అక్టోబరు 4:—

జపాను జర్మనీ దేశాల రేడియోవార్తలను విని వాటిని వెల్లడిచేసినందుకు వకనికి స్పెషలు మేజస్ట్రేటు 5 యేళ్లు కఠిన శిక్ష వేశాడు. ఆ రేడియో సెట్టును పోలీసువారు తీసుకొనిపోయారు.

చైనాలో విల్కీ పర్యటనం

ఫ్యాక్టరీలను పరిశీలించుట

చుంకింగు, అక్టోబరు 4:—

చైనాలోనిఫ్యాక్టరీలను నెండలు విల్కీగారు పరిశీలించుచున్నారు. విల్కీగారు గొప్పఫ్యాక్టరీలకు పరిశ్రమలకు అమెరికాలో నిర్వాహకులుగా నున్నారు. ఒక ఫ్యాక్టరీలోనికివెళ్లి ఆ ఫ్యాక్టరిమేనేజరుతో మాట్లాడిరి. విల్కీగారి ప్రశ్నలకు, సంభాషణకు అతడు ఆశ్చర్యపడి "విల్కీగారికి వ్యాపార విషయము లన్నియు ఆపాదముస్తకం తెలుసును" అన్నాడు.

యుద్ధానంతరస్థితి-విల్కీగారి కోరిక

ఆదివారంనాడు విల్కీ గారు ఒక టీపార్టీ సందర్భమున యుపన్యసించుచు ఇట్లుచెప్పిరి. మాండేటుప్రభుత్వాలు అధికారప్రాబల్యములు, మొదలైనవి ఇకముందు ప్రపంచంలో ఉండరాదు. అన్నిరాజ్యాలకు, ఆయారాజ్యాల ప్రజలు కోరినట్లుగా వారికి స్వేచ్ఛా స్వాతంత్ర్యావకాశములుండవలెను. యుద్ధానంతరం సమ్యమైన నూత్నప్రపంచ ధర్మము ఏర్పడవలె నని నేను ఘోషించుచున్నాను.

చెకియాంగు పట్నాలపై దాడి

సముద్రతీర మార్గ ఆధిపత్య యత్నము

చుంకింగు, అక్టోబరు 4—

చెకియాంగు రాష్ట్రంలో 3 ప్రధాన పట్నములను కిన్వా, లాంచీ, టుంగ్యాంగులపై నిత్యమును జయప్రదముగా దాడి జరుపుచున్నట్లు ఆదివారం చైనీయప్రకటనలో గలదు. సముద్రతీర మార్గముల ఆధిపత్యమును సంపాదింపవలె నని చైనాప్రయత్నము. ఈ ప్రయత్నమును సాగనీయకుండా చేయవలెనని జపానుసంకల్పము. ఎందుచేతనంటే చెకియాంగు విమానాశ్రయా లన్నీ గూడా టోకియోమీద బాంబులు వేయటానికి అందుబాటులో నున్నవి.

బ్రిటిష్‌వారి గర్వము భారతీయుల అనుమానాలు

సమస్యా పరిష్కారమునకు అవరోధములు

న్యూయార్కు, అక్టోబరు 3:—

"భారతదేశ వ్యవహారాల్లో ఇతరులు బహిరంగంగా జోక్యం కలగజేసుకోటం బ్రిటిషువారికి గాని, భారతీయులకు గాని ఇష్టంవుండదు" అని స్క్రిప్సు - హోవార్డు పత్రికల ఫారిన్ ఎడిటర్ ఫిలిప్ సిమ్సుగారు వ్రాస్తున్నారు. అందుకు ఇష్టపడరుకాబట్టి అప్రత్యక్షంగ సూచనలు చేయబడవలెను.— బ్రిటిషువారి గర్వమూ, భారతీయుల అనుమానమూ ఈరెండున్నూ పరిష్కారానికి ముఖ్యమైన ప్రతిబంధకాలు. బాల్కన్ రాజ్యాలవలె ఇండియాను విభజించకుండా ప్రభుత్వ నిర్మాణాన్నిగూర్చి, కార్యనిర్వాహకవర్గాన్ని గురించిన్నీ, హిందువులు, ముస్లిములు ఒప్పుకొనే టంతటివరకూ, ఫెడరల్ పద్ధతిమీద ఇండియాను నిర్మించి, సంస్థానాలకూ, రాష్ట్రాలకూ రెసిడ్యుయల్ అధికారాలతో కేంద్రప్రభుత్వం ఏర్పరుపవలసిందిగా ఇండియాలోని ఉత్తమనాయకులు కొందరు సూచించిన విధానాన్ని సిమ్సుగారు వివరిస్తున్నారు. బ్రిటిషు రాజప్రతినిధి ఇప్పటివలెనే వుండేట్టుగానూ, యుద్ధనిర్వహణకు సలహాసంఘంలాంటి కొన్ని ఏర్పాటులు జరగవలసినట్లుగానూ ఆ విధానం సూచిస్తున్నది.

హంగేరీ రుమేనియాల మధ్య కలతలు

యుద్ధమునకు తెగబడునా?

అంకారా, అక్టోబరు 4:—

రుమేనియానుండి లాగికొని ట్రాన్సిల్వేనియాలోని కొంత ప్రదేశమును మాకు జర్మనీ హంగేరికి ఇచ్చెను. అప్పటినుండి హంగేరీ రుమేనియాలకు పచ్చిగడ్డివేసిన మండుచున్నది. రష్యాలో పోరుటకుగాను ఎక్కువ సేనలను రుమేనియా పంపినచో మరల ఆ ప్రదేశమును రుమేనియాకు ఇప్పించెదనని జర్మనీ ఇప్పుడుఆశపెట్టుచున్నది. ఈవాగ్దానము జర్మనీతర్వాత పాటించునని పలువురు విశ్వసించుటలేదు. మత్సరము హెచ్చుటచే హంగరీ రుమేనియాలు త్వరలో ఒండొంటిపై యుద్ధము ప్రకటించుకొనునని కొందరనుచున్నారు.

అలూషియను దీవులలో అమెరికను ఆక్రమణ

వాషింగటను, అక్టోబరు 4:—

అలూషియను దీవులలోని ఆండ్రినోఫ్ దీవిలో ఆకస్మికంగా అమెరికను సేనలు దిగెను. కిస్కా దీవి ఇదివరకే జపానువారిచే ఆక్రమింపబడియున్నది. ఆండ్రినోఫ్‌కున్ను కిస్కాకున్ను 245 మైళ్లదూరం కలదు. అనగా విమానంమీద ఒకగంటప్రయాణం.

జాతీయ ప్రభుత్వము

భారతీయుల కోరికను బ్రిటనుఅంగీకరింపవలెను

సప్రూ, జయకర్ల సూచనకు బ్రిటిష్ డెమొక్రాటుల ఆమోదము

అపాయకరమగు ఈ అవష్టంభనను అంత మొందింపవలెనను హెచ్చరిక

(ప్రత్యేకవిలేఖరి)

లండన్, అక్టోబరు 5:—

డెమొక్రాటిక్ కంట్రోలు యూనియన్ కార్యనిర్వాహకులు సర్ నార్మన్ ఏంజెల్, మార్క్వైస్ ప్రభువు, కింగ్స్‌లీ మార్టిన్ గార్లు శ్రీ సి. రాజగోపాలాచారి, సర్. తేజ్ బహదూర్ సప్రూ, యం. ఆర్. జయకర్ గార్ల పేర ఈ క్రింది సందేశాన్ని పంపారు. సర్. నార్మన్ ఏంజెల్‌గారు సుప్రసిద్ధ గ్రంథకర్తలు. కింగ్స్‌లీ మార్టిన్ గారు 'న్యూ స్టేట్సుమన్-నేషన్' పత్రికాసంపాదకులు.

అపాయకరమగు పరిస్థితి

"భారత దేశంలో ప్రస్తుత మేర్పడిన ప్రతిష్టంభన అపాయకరమే గాక అప్రతిష్ఠకు కూడ హేతుభూతమైనది. మిత్రరాజ్యములన్నిటిలోనూ బాధ్యత గలవారందరూ ఈ విషయమై ఏకాభిప్రాయంతో వున్నారు. సమస్యాపరిష్కారానికి ఇప్పటికైనా సమయం మించిపోలేదని మేము నమ్ముతున్నాము. అందుచేత ఇండియాలో పరిష్కారానికి కోసం నిర్మాణాత్మకమైన సూచనలు చేస్తున్నవారికి ఈ దేశంనుంచి సాధ్యమైనంత ఎక్కువ సహకారం కలగవలెనని మేము ఆశిస్తున్నాము. సెప్టెంబరు 10 వ తేదీ బ్రిటిషు ప్రధానామాత్యుడుచేసిన ప్రకటన "ఆంగ్ల - భారత సంబంధాలను అభివృద్ధిచేయటానికి తోడ్పడునటువంటిది కాకుండుచేతను, ఈ సందిగ్ధ సమయంలో బ్రిటిషుప్రభుత్వం చేయగలిగిందల్లా కాంగ్రెసును నిరోధించటమేనని వారి ఉపన్యాసం విశదంచేయటంచేతనూ, మన ఈ ప్రయత్నం ఈసమయంలో చాలా అవసరమై యున్నది. ఇండియన్ మెట్రోపాలిటన్ బిషప్ ఫాస్ వెస్టకాట్‌గారి యొక్కయూ, భారత రాజ్యాంగవేత్తలు శ్రీ సి. రాజగోపాలాచారి, సర్ తేజబహదూర్ సప్రూ, డాక్టర్ జయకర్‌గార్ల యొక్క ప్రయత్నాలను మేము ముఖ్యంగా ఆమోదిస్తున్నాము. వీరు కేవలము తమకు తామే మాట్లాడటంలేదు. జపాను నెదిరించటానికై భారత దేశరక్షణకు సహాయపడగల జాతీయప్రభుత్వ సంస్థాపనను ఇండియాలోని వివిధ రాజకీయ పక్షములవారూ ఆశిస్తున్నట్టు నిదర్శనాలు అనేకం ఈమధ్య కనుపిస్తున్నవి.

"దేశరక్షణ నిమిత్తం భారతప్రభుత్వాన్ని నెలకొల్పవలసిందిగా ముస్లింలీగు, హిందూ మహాసభ, కాంగ్రెసూ, తదితర రాజకీయ పక్షాలవారంతా ఏకగ్రీవంగా కోరుతున్నారు. 'ఈవివిధ పక్షాలూ, సంస్థలూ కాంగ్రెసుతో న్యాయహక్కులు పరిష్కరించుకోటానికి అభ్యంతర మేమీ వుండరాదని' సప్రూ, జయకరుగార్లు చేసిన సూచనను మేము బలపరుస్తున్నాము. ప్రస్తుత పరిస్థితుల్లో జాతీయప్రభుత్వాన్ని స్థాపించేవారు సైనిక వ్యాపారనిర్వహణం యావత్తూ సర్వసేనానికి వదలిపెట్టటానికీ, భారత భావిరాజ్యాంగాని గురించిన్నీ, ఇండియాలోని వివిధసంఘాల హక్కులనుగురించిన్నీ వివాదాంశములు యావత్తూ యుద్ధం ముగిసేవరకూ కట్టిపెట్టి వుంచవలె నని వీరు తెల్పినదానితో మేము ఏకీభవిస్తున్నాము.

జాతీయ ప్రభుత్వం

క్రొత్తగా స్థాపించబడే ప్రభుత్వం రాజప్రతినిధి సభ కాకుండా ముఖ్యాధికారం కలిగినటువంటి జాతీయ ప్రభుత్వమై యుండవలెనని హిందువులు,

(3-వ పేజీ చూడుడు)

నాకు బాబావాటరే ఇష్టము

Ba-Ba Water

పిల్లలకు చేదిమందులను ఇచ్చుటకష్టం. ఏబిడ్డకైనను బా-బా వాటర్ హితముగానుండును. ఉపశమనము కలుగజేయును. దానిశక్తి మిక్కిలి శ్లాఘనీయమైనది

బిడ్డలకు సంజీవి

అన్నిచోట్ల అమ్మబడును

B. W. 2.

బాబావాటర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, హైదరాబాదు, దక్కన్, ఇండియా.

కావలెను

క్రొత్తదిగాని లేక సెకండుహాండుది గాని, మిల్లింగు మెషిను ఒకటి కావాలి. పూర్తివివరాలతో వ్రాసుకోండి: మెస్సర్సు సల్తానాలి & కో, చిక్ పేట, బెంగుళూరుసిటీ.

నోటీసులు

తెనాలి తాలూకా పెదపాలెం కాపు రస్తుడు నాశిరెడ్డి వీరయ్య తెలియజేయునది. నాకు జీవించియున్న వారిలో 3 వ కుమారుడైన శ్రీరాములు మైనరై యున్నాడు. అతడు శివరామప్రసాద్ అనే పేరుతో వ్యవహరించుకూ యున్నాడు. నానిరోధులైన కొంతమంది అక్రమలాభము పొందు దురుద్దేశ్యముతో నా కుమారుని పెదపాలెం నుండి తీసికొనిపోయి దుష్సాంగత్యములలోనికి దింపి ప్రతిఫలశూన్యముగా కొన్ని ప్రోనోట్లున్ను, యితర దస్తావేజులు పొందప్రయత్నించుచున్నట్లు నాకు తెలియవచ్చినది. నాకు వున్న ఆస్తి యావస్తు నాస్వార్జితమై యున్నది. అతనికి ఎట్టి ఆస్తిలేదు. కాబట్టి ఎవరైననూ సదరు శ్రీరాములుకల్ల ఎట్టి ప్రోనోట్లుగాని ఇతర దస్తావేజులుగాని పొందిన అవి చెల్లనేరవని యిందుమూలమున తెలియచేయడమైనది.

నాశిరెడ్డి వీరయ్య,
పెదపాలెం, 3-10-42.

బ్రాహ్మణ కోడూరు గ్రామకాపు రస్థుడు కోళ్లపూడి కోటయ్య కుమార్డు పిచ్చయ్యగారికల్ల ఇష్టస్త్రీకన్య పొందియిందుమూలమున తెలియచేయునదేమనగా, మాకల్లయింటుసోదరుడు సుబ్బయ్యగారి 9-8-42 న ఇంటెస్టేటుగా చనిపోయినంతలో ఆయన కుమార్తెలు 1. పాతకమూరి వెంకాయమ్మ, 2. కుందుర్తి సోమిదేవమ్మలు ఆస్తిని నష్టపరచవలయునని ప్రయత్నములు చేయుచున్నారనిన్నీ అట్టి అన్యాక్రాంతములు గాని, ఋణములుగాని సదరు ఆస్తిని బయండు చేయనేరవనిన్నీ తెలుసుకునేది.

తెనాలి, 1-10-42. } డి. భావనారాయణ, అడ్వొకేటు.

కోర్టు ఆఫ్ స్మాల్ కాసస్ మద్రాసు
సూట్ నెం. 2124/42
వాది:—వి. పి. వెంకుబాయుడు.
ప్రతివాదులు:—యెల్లూరి రాఘవయ్యనాయుడు, యెల్లూరి చినరాఘవయ్యనాయుడు.
యెల్లూరి రాఘవయ్య నాయుడికి:—

వాదికి ప్రతివాదులు లావాదేవి మూలమున అచ్చవలసిన రూ 197-0-0 ఖర్చులతో పటా రాబట్టుటకై వాది వేసిన పైదావా మూడవజడ్జిగారిసమక్షమున 8-10-42 తేది ఉదయం 11 గంటలకు విచారింపబడును. ప్రతివాదులు హాజరుకానిచో దావా వాదిపక్షమున తీర్మానింపబడును.

వి. మునిరత్నంనాయుడు, బి.ఏ.బి.ఎల్.
అడ్వొకేటు, మద్రాసు.

ఉచితము

మా న్యూగోల్డు నగల ఏజన్సీని తీసుకొని నెలకు రు. 500/- సంపాదించుకోండి. ఒక జత చెవిపోగులు, రెండు ఉంగరాలు, రెండు జతల గాజులు, నాల్గు తులాల న్యూగోల్డు శాంపిలు శెట్టుగా పంపుతాము. ఏజన్సీ షరతులు క్యాటలాగు ఉచితము. c (2-65)
MODERN GOLD INDUSTRIES, NISBET ROAD, LAHORE.

—: చర్మ సబ్బులు :—
ఆంధ్రుల అభ్యున్నతికి మూలకారణం. ఆంధ్రులకు ప్రియమైన సబ్బులు. ఇందులో క్రొవ్వుగాని ఇతర దేహాంశప్రవరగములైన వస్తువులుగాని చేరలేదు.
ఆంధ్ర { సినిమా తారలచేతను; రేడియో తారలచేతను
పేరుగాంచిన సబ్బులు.
వివరములకు: సౌత్ యిండియన్ సోప్ వర్క్సు జి. టి. మదరాసు.

డా॥ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి
బెజవాడ (లేక) రాజమండ్రి
వారి ఔషధములును, గ్రంథములును, అనుభూత ఔషధములును, లోకప్రసిద్ధములు. కావలసినవారు వారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును. మరియు వారి స్టాకిస్టుల అందరివద్ద కూడ లభింపగలవు.

కుష్టు, బొల్లి వగైరా
మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స. క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగో॥ జిల్లా.

గంటలపంచాంగం

చిత్రభానునం॥ భాద్రపద బ॥ ఏకాదశి 1942 నం॥ అక్టోబరు 6 మంగళవారం
మం॥ ఏ ఉ 8-12 ఆ॥ శే 6-44 వర్జ్యం రా 7-36 మొ 9-18 కు.
బ॥ ద్వాదశి అక్టోబరు 7 బుధవారం
బు॥ ద్వా ఉ 9-11 మ ఉ 8-20 వర్జ్యం సా 4-41 మొ 6-21 కు.

ఆంధ్రపత్రిక
1942-వ సం॥ అక్టోబరు 5 తేది సోమవారము

రెండవరంగము—స్టాలిన్

గృహచ్ఛిద్రములవలెనే, మిత్రవర్గమునందు గల్గు విభేదములగూడ, వీథికి దెచ్చుకొనకుండ గుప్తముగ సర్దుబాటు చేసుకొనుట రాజనీతి. విభేదములు బయల్పడుచో, శత్రువులు వాని నుపయోగించుకొనవచ్చును. మిత్రమండలి దేశముల యందలి ప్రజల అన్యోన్యభావాభివృద్ధికి గూడ నిది భంగకరము. అందుచే మిత్రరాజ్యము లట్టి విభేదము లేర్పడినపుడు, సాధారణముగ కడు రహస్యముగ సర్దుబాటు చేసుకొనుచుందురు. కాని, ప్రస్తుతము "రెండవ రంగము"ను గురించిన విషయములుమాత్రము, ఆ పద్ధతిని వదలి, బహిరంగమగు చర్చనీయాంశములగు చుండుట, సంతోషదాయకమగువిషయము గాదు.

ఆంగ్లదేశమునందును, అమెరికాయందును గూడ, మిత్రమండలి ఐరోపాలో రెండవ రంగమును వెంటనే ప్రారంభించుట అవసరమని పలుదినములుగ నాందోళన మొనర్చుచున్నారు. అటుల ప్రారంభింపకపోవుట రష్యాకు ద్రోహ మగుటయె గాక మిత్రమండలి అంతిమవిజయమును కూడ కష్టసాధ్య మొనర్చునని వీరి యభిప్రాయము. ఈ విషయమున రష్యాప్రజలయందంతకంటెను ఎక్కువ ఆశాభంగము వ్యాపించుచున్నది. రష్యాలో ప్రజలు రోజుకు ఏబదిమారులైనను రెండవరంగ మెపుడు ప్రారంభింపబడు నని తనను ప్రశ్నించి రని వెండెల్ విల్కీగారు వెల్లడించిరి. అమెరికా బ్రిటనులయందలి ప్రభుత్వముల నీ విషయముమై "ముల్లుకర్రతో పొడుచుచుండ" వలసి యున్న దని అతడు పల్కెను. ఈవాక్యములు, బ్రిటిషు డిప్యూటీ ప్రధాని యగు మేజరు అట్లీగారికి చాల ఆగ్రహమును గూడ గల్గించెను. కాని, రష్యాప్రధాని యగు స్టాలిన్ ఈ విషయమున నిన్న అమెరికా పత్రికాప్రతినిధితో గావించిన ప్రసంగమును జూడ, బ్రిటను అమెరికాలు, రెండవరంగమును ప్రారంభింపకపోవుట సోవియటు రష్యాయందు ఎట్టి అసంతృప్తిని కల్గించినదియు వెల్లడి గాగలదు. ప్రస్తుత యుద్ధపరిస్థితులలో "రెండవ రంగ ప్రారంభము అత్యంతప్రధాన మైన" దనియు, రష్యా మిత్రరాజ్యములకొనర్చుచున్న సహాయముతో పోల్చినయెడల, అమెరికా బ్రిటనులు రష్యాకొనర్చుచున్న సహాయము "అత్యల్ప మ"ని యు ఆతడు ప్రకటించెను.

యుద్ధవ్యవహారముల గమనించుచున్నచో, స్టాలిన్ దెలిపిన అసంతృప్తిని అర్థమొనర్చుకొనుట కష్టము గాదు. 15 నెలలుగా, సోవియటు సేనలు, జర్మను సైనికయంత్రపు ఉద్ధృతమునంతను తమవైకి ద్రిప్పుకొని పోరాడుచున్నవి. ఇన్ని నెలలుగా, బ్రిటనును—అమెరికాయును గూడ, తమబలము నభివృద్ధిపరచుకొనుచు విశ్రాంతి గైకొనుచుండుట తప్ప- పెద్దయుద్ధములయం దెచటను పాల్గొనలేదు. జర్మనీపైకి విమానముల నంపి బాంబులవేయుట, ఉత్తరాఫ్రికా యెడారులయందు సంఘర్షణలు మాత్రమే బ్రిటను అమెరికాలు శత్రువులపై వ్యగ్రముగ సాగించుచున్న పోరాటములు. రష్యాపై హిట్లరు దాడిని సాగించిన నాటనుండియు లభించిన ఈవిశ్రాంతి నుపయోగించుకొని, ఐరోపాలో రెండవరంగమును ప్రారంభించుటకు సిద్ధపడియుండవచ్చునని రష్యనుల తలంపు. అంతియగాక, గత 15 నెలల పోరాటమున రష్యా దారుణమగు నష్టములకు గురియై విషమ మగు స్థితిలో పడినది. ఈ సమయమున గూడ బ్రిటను రెండవరంగమును ప్రారంభింపక పోవుట రష్యనుప్రజల మనస్సు కెంతకష్టముగ నుండునో యూహించుకొనుట కష్టము గాదు.

స్టాలిన్ నుడివినతులు—బ్రిటను అమెరికాలు రెండవరంగమును ప్రారంభించినను, ప్రారంభింపకపోయినను గూడ—సోవియటు ప్రజలు తుది మనిషివరకును, తుది అంగుళము భూభాగము వరకును గూడ శత్రుల ప్రతిఘటించి పోరాడుచునే యుందు రని నమ్మవచ్చును, స్టాలిన్ గ్రాడుకొరకు ఇన్ని నెలలుగా జరుగుచున్న దారుణ పోరాటమునకంటె, ఇందుకు వేరొక నిదర్శన మక్కర లేదు. కాని, రష్యనులకృతనిశ్చయ మెంత వజ్రసమానమైనను, శత్రుబలాబలముల నలక్ష్య మొనర్పరాదు. హిట్లరు గతవారము గావించిన ప్రసంగమున గాంచినచో, నతడు స్టాలిన్ గ్రాడును ఆక్రమించుకొనుటతో, ఈ వత్సరమునకు ఉత్తరరష్యాయందు సమరము నిలిపివేయవచ్చును. గతవత్సరమున వలెనే, ఈ వత్సరము గూడ, శీతకాలపు రాకతో, అక్షసేన లచట, వ్యగ్రమగు దాడుల విరమించి తమ స్థావరముల కాపాడుకొనుచుండును. ఈ సందర్భమున,— గత మూడు నాల్గునెలలలో జర్మను లాక్రమించుకొనినప్రాంతములవలన—రష్యాకు గల అపారమగు గోదుమసస్యములును, నూనె ఇనుము మొదలగునవియు తగ్గిపోవు నని యంగీకరింపక తప్పదు. జర్మనులు దక్షిణకాకేసియానుప్రవేశించి బాకూ నూనెగనులను గూడ ఆక్రమించుకొనుచో, రష్యాకు మరింత నష్టము. అందుచే 1943 సంవత్సర వసంతకాలమునకు, రష్యాయొక్క శక్తి ఇప్పటికంటె హెచ్చునని తలంచుటకు వీలులేదు. రష్యాయం దా విధముగ హిట్లరుకు విశ్రాంతి చిక్కినపిదప తనబలము నంతను, బ్రిటను అమెరికాలు ఐరోపాలో ప్రారంభింపగల రెండవరంగముపైకి త్రిప్పకొనుటకు హిట్లరున కవకాశ మేర్పడును. అందుచే, కాలము గడచిన కొలదియు, ఐరోపాలో రెండవ రంగము నారంభించుట బ్రిటనునకు అసాధ్యమని రష్యనుల భయము. ఈ భయము నిరాధారమైన దని చెప్పుటకు వీలులేదు. కాని ఈ సందర్భమున ఇంకొక విషయమును గూడ మరువరాదు. ఐరోపాలో శీతకాలము అపుడే ప్రారంభ మగుచున్నది. ఈ ఋతువునందు, ఐరోపాలో దండయాత్రల సాగించుటకు ఇది అనుకూలమైన కాలము గాదు. అందుచే ఈ విషయమున పరస్పర విమర్శలకు తావొసగకుండ, జర్మనీపై పోరాటమున మిత్రదేశములన్నియు సమముగ పాల్గొను వ్యూహమును నిర్మించుకొనుటవపరము.

జర్మనులు అలసిపోయిన సూచనలు

స్టాలినుగ్రాడు యుద్ధములో క్రొత్తమార్పు

వారంరోజుల క్రిందటికంటె పరిస్థితులు స్తిమితపడినవి

మాస్కో, అక్టోబరు 4:—

"బ్రహ్మాండమగు స్టాలినుగ్రాడు యుద్ధములో ఎవరు మొదట అలసిపోదురో వారోడిపోవుట తథ్యము. విపరీతనష్టమునకు లోనై, జర్మను లలసిపోయిన సూచనలు కనబడుచున్నవి. ధాటి తగ్గకుండ యుద్ధము సాగించుటకు వలయునన్ని క్రొత్త సేనలను వారు తేజాలకున్నారు" అని రాయిటరు ప్రత్యేకవిలేఖరి వ్రాసెను.

మాస్కో, అక్టోబరు 4:—

రాయిటరు ప్రత్యేక విలేఖరి వృత్తాంతములో ఇంకను ఇట్లు కలదు:—

"ఉభయపక్షములు పైనికులు కనీసం 10 లక్షల మంది యైనను స్టాలిన్గ్రాడుయుద్ధములో పాల్గొనుచున్నారు. వేలకొలది శవములు దహనసంస్కారములు లేక గుట్టలవలె పడియున్నవి. ఫిరంగిగుండ్ల మంటల వెలుతురులో రాత్రిపూటకూడ అవి కనుపించుచున్నవి.

ఉభయపక్షములును అలసటచెందియున్నను జర్మనులే యెక్కువగా అలసియున్నారనుట తథ్యము. వారి సైనిక నష్టము అపూర్వము. వారి సైనికులలో వీరాధివీరులందరు మరణించిరి. మిగిలియున్నవారంతే ప్రయోజకులుకారు. ఒకచోట మనుష్యులు చాలక, పంతెనలను నిర్మించు ఇంజనీర్లను, జర్మనులు పోరులో నిలిపిరి. యుద్ధము చేతకానివారగుటచేత వారు హతులగుటకు ఎక్కువసేపు పట్టలేదు. సైనికనష్టమును భర్తీచేసికొని స్టాలినుగ్రాడులో పట్టుదలతగ్గకుండ యుద్ధముసాగించుటకు వలయునన్ని క్రొత్తసేనలను జర్మనులు తేగలుగుట లేదు.

శత్రువుకు విపరీత నష్టం

స్టాలినుగ్రాడునకు ఉత్తరమున ప్రతిదినము కనీసము మూడువేలమంది, ఇతర చోట్ల మరొకవెయ్యిమంది శత్రుసైనికులు మృతి పొందుచున్నట్లు రష్యనులు లెక్కివేసిరి.

జయించిన స్థలములను శత్రువు కోల్పోవుట

సైనిక నష్టముతోపాటు, శత్రువు బాగేషము శ్రమపడి పట్టుకొన్నస్థలములను ఒకటొకటిగా జారవిడుచుచున్నాడు. అతడు అలసిపోయి బలహీనమయి నాడనుటకు ఇది ఒక నిదర్శనము. చాలా చోట్లలోనుండి అతని సేనలు తరిమివేయబడెను.

పరిస్థితులు స్తిమితపడినవి

15 రోజుల క్రిందటి కన్నను వారము రోజుల క్రిందటి కన్నను పరిస్థితులు స్తిమితపడి రష్యనులకు సుముఖముగా నున్నవనుటకు సందేహము లేదు.

ప్రపంచచరిత్రలో ఎన్నడును స్టాలిన్ గ్రాడువంటి మహాయుద్ధము జరుగలేదు."

వాల్గా మీదుగా క్రొత్త రష్యను సేనలు

లండను, అక్టోబరు 4:—

తూర్పునుండి క్రొత్త రష్యను సేనలు రాత్రిపూట వాల్గానదిని దాటి స్టాలిన్ గ్రాడులో ప్రవేశించుచున్నట్లు జర్మను రేడియో ఒప్పుకొనెను. సేనలతో పాటు ఆహారపదార్థములు ఆయుధసామగ్రి గూడ వచ్చుచున్నవి.

చాలా క్రొత్తసేనలు వచ్చినట్లు రాయిటరు ప్రత్యేక విలేఖరి తెలిపెను.

స్టాలిన్గ్రాడున కుత్తరమున ఉభయపక్షముల సేనల చిత్రగతులు

స్టాలిన్గ్రాడులో వత్తిడి తగ్గించుటకై స్టాలిన్గ్రాడున కుత్తరమునను దక్షిణమునను రష్యనులు ప్రారంభించిన యుద్ధములు రానురాను తీవ్రమగుచున్నవి.

ఉత్తరమునుండి రష్యను సేన నగరమువంకకు దక్షిణముగా త్రోసుకొని వచ్చుచుండగా, నగరమునుండి కొంత శత్రుసేన రష్యనులతో పోరి ఉత్తరముగా పురోగమనము సాగించుచున్నది. రష్యను సేన నగరమువంకకు 200 గజములు ముందునకు వచ్చెను. మార్గమునగల బలీయమగు శత్రు రక్షణలను భేదించెను. ఇచ్చట రష్యను టాంకులు ఎక్కువగా పనిచేయుచున్నవి.

ఒక కొండను నిలుపుకొనుటకుగాను శత్రువు 150మందిని బలియిచ్చెను. ఒకశత్రు సయినిక కేంద్రస్థానముపై దాడి జరిపి ముఖ్యమగు పత్రములను రష్యనులు పట్టుకొనిరి.

తిరుగుదాడి సాగించుటకు ప్రయత్నము చేసిన జర్మనుకాల్బలమును జర్మను టాంకు బలమునుండి రష్యనులు చీలదీసిరి. కొన్ని క్రొత్తస్థలములు వారిచే జిక్కినవి. సురక్షితమగు జర్మనుదుర్గ మొకటి లొంగిపోయినది.

శత్రుప్రతిఘటన మిచ్చట బాగా ఎక్కువైనను రష్యనుల ఉద్ధతికూడ హెచ్చినది. ఇంకను హెచ్చుసూచనలును కలవు.

నగరమునకు వెలుపల నున్న ఒక గ్రామముమాత్రము శత్రువశమయ్యెను.

స్టాలిన్గ్రాడుకు దక్షిణమున

స్టాలిన్గ్రాడుకు దక్షిణమున రష్యనులు రెజిమెంటు సర్వనాశనమయ్యెను. 25ఏళ్లక్రిందట ఇది గొప్ప సమరభూమిగా నుండెను. మరల ఆదశ ఇప్పుడు పట్టినది. ఇటికలరూపమున నున్న దాహకపదార్థములను శత్రుటాంకులం రోడ్లపై వెదజల్లి దుర్భరమైన వేడిని పుట్టించుచున్నవి.

నగరములో

స్టాలినుగ్రాడులోపల ఉత్తరభాగమున కొన్ని గంటలుగా నెలకొనిన ప్రశాంతి, జర్మనులు మరలదాడులుప్రారంభించుటతో ఆఖరయినది. అమితమగు కాల్బలముతోను, అత్యధికసంఖ్యాకమగు టాంకులతోను విమానసహాయముతోను రష్యనులు విజృంభించిన శత్రువును నిలిపివేసితిమి-అని రష్యను రేడియో ప్రకటనలో కలదు. పైనుండి బాంబులు, ప్రక్కలనుండి ఫిరంగిగుండ్లు, ఎదుటనుండి సైనికులదాడులు తట్టస్థమగుచున్నను వెలవక నగరవీధులలోని రష్యనులు రోడికొన్స్టేవ్ గారి నాయకత్వమున, ఉన్న ఇళ్లను వదలక పట్టుదలతో సంరక్షించుచున్నారు. జర్మను లాక్రమించికొన్ని గృహములను ఫిరంగిగుండ్లచేత పడగొట్టి వారిని కొంతమేరకు వెనుకకు తరిమివేసిరి.

క్రొత్తరకపు రష్యను ఫిరంగి

ఒక క్రొత్తరకపురష్యనుఫిరంగి యుద్ధరంగములో పనిచేయుచున్నదని జర్మను రేడియో చెప్పెను. అది గుండ్లుప్రేల్చినపుడు కొన్ని క్షణములపాటు ఉరుము వంటి ధ్వని తగ్గకుండ వినబడుచుండును. ఇది ఒకటికన్న ఎక్కువ గొట్టములు గల కందకపు ఫిరంగియై యుండును. గుండ్ల పరంపరలను అతిశీఘ్రముగా ప్రేల్చగలదు.

కాకసస రంగం

మాస్కో, అక్టోబరు 4:—

కాకసస పశ్చిమభాగమున 14 కొండలను అనేక ప్రజావాసములను రష్యనులు నాకాదళ సైనికులు పట్టుకొనిరి. వెయ్యిమంది శత్రుసైనికులను తేగటార్చిరి. ఒకచోట శత్రువు చాలు మూల తెలియకుండ పారిపోయెను.

కాకససు తూర్పు భాగమున గ్రాజ్నీ పెట్రోలు గనులవంకకు పోకుండ శత్రువుకు మజ్దాక్ ప్రదేశంలో గొప్ప నిరోధ మేర్పడినను ఒక క్రొత్తస్థలములో శత్రువు ప్రవేశింపగలిగెను. విపరీతమగు టాంకునష్టమువల్ల భయము పుట్టి చాలా కొలదిటాంకులను మాత్రము శత్రువు యుద్ధమునకు పంపుచున్నాడు. రష్యనులబలము ఇచ్చట బాగా ఎక్కువగ నున్నది. జర్మను విమానబలము యొక్క ఒత్తిడి ఇక్కడికన్న కాకసస పశ్చిమ భాగములోనే ఎక్కువ అని చెప్పవచ్చును. అచ్చట ప్రతిమారు 300 కన్న తక్కువ జర్మనువిమానములు వచ్చుటలేదు.

ఇతర రంగములు

మాస్కో, అక్టోబరు 4:—

వరోనెజురంగంలో ఒకచోట శత్రురక్షణలు ధ్వంసమైనవి. ఒక్కరోజులో 1800 మంది జర్మనులు మరణించినట్లు రష్యనుప్రకటన లెక్కవేసెను. గొప్ప జర్మను దాడిని భగ్నముచేసి రష్యనులు జర్మనులను డాన్ నదిలోనికి త్రోసివేసిరి.

మాస్కోరంగంలో శత్రుదాడులేవియు ఫలవంతములు కాలేదు.

లెనిన్గ్రాడురంగంలో ఒక పట్టణము యొక్క ద్వారములవద్ద పోరాటము సాగుచున్నది.

శత్రువిమాన నష్టము

కడచినవారములో 257 జర్మను విమానములు, 137 రష్యనువిమానములు కూలెను.

ఈజిప్టులో

కైరో, అక్టోబరు 24:—

ఈజిప్టులో ఇసుకదుమారములు హెచ్చుగా నుండుటవల్ల విమానసంచలనం తగ్గినది.

జర్మనీకి ఆహారపదార్థములు

యూరోపులో ఆక్రమిత దేశములనుండి దొరకుచున్నవి

జర్మనుమంత్రి గోరింగుప్రకటన

లండను, అక్టోబరు 4:—

యూరోపులో జర్మనీ ఆక్రమించిన దేశములలో పండిన ఆహారపదార్థములే, యావత్తు జర్మనుసైన్యమునకు ఆహారమగుచున్నవని జర్మను మంత్రి గోరింగుగారు ప్రసంగించిరి. ఆక్రమిత దేశాలలో ప్రజలకు తిండి చాలకపోవుటకు బాధ్యత తనమీద లేదని వెనుక జర్మనీ చెప్పినమాట అబద్ధమని ఇందుమూలముగా విశదపైనది. ఆ దేశముల ఆహారద్రవ్యములను జర్మనీ తన సైన్యంకొరకు లాగికొనుటవల్లనే అచ్చట కఱవు పుట్టెనని గోరింగుగారి ప్రసంగమువల్ల బుజువైనది. ఆదేశములు తిండిలేక మాడుటకు జర్మనీ సర్వులు కారణమగుటవల్లనే ఆదేశములకు తిండిపంపుటకు బ్రిటను నిరాకరించియుండెను.

బర్లిను, అక్టోబరు 4:—

జర్మనీకి కావలసినంత పంట ఈ ఏడు లభించినందుకుగాను భగవంతునికి వందనము లర్పించుచు గోరింగుగారు చేసిన పై ప్రసంగముయొక్క వివరములు:—

"మనము యూరోపులో జయించిన రాజ్యములలో పండినపంట జర్మను సైన్యమునకు యావత్తుకును జర్మనుప్రజలకును సరిపోవును. మనసైన్యమునకు ప్రజలకు సరిపోగా మిగతితిండిమాత్రమే ఆరాజ్యములలో ప్రజలకు వదలివేతును. సముద్రముమీదుగా ఆహారద్రవ్యములు బ్రిటను రానీయకపోవుటవల్ల జర్మనీకి కష్టము కలుగదు.

బ్రిటిషు విమానదాడులు

బ్రిటిషు విమానదాడులకు పాత్రమగుచున్న జర్మనీభాగములలో ప్రజలకు ఎక్కువ మాంసము పంచిపెట్టెదము. బ్రిటిషు దాడులకు ప్రతిక్రియగా ఎక్కువ విమానములను బ్రిటనుపై పంపజాలకున్నందుకు నాకు చాలా విచారముగా నున్నది. మన విమానము లన్నియు రష్యాలో పనిచేయుచున్నవి.

ఫ్రాన్సులో డీపేలో బ్రిటిషుసేనలు దిగినది, రెండవరంగము ప్రారంభించుటకే. కాని సులభముగా మరచిపోవుటకు వీలుకానంత గొప్ప నష్టమును చూరగొనెను. ఇట్టి బ్రిటను దేశం ఏవిధముగా యుద్ధములో జయించునో నాకు బోధపడుటలేదు."

సాలమను దీవులపై మిత్ర విమానదాడి

5 జపాను క్రూయిజరులకు నావలకు నష్టము

నైరృతి పసిఫిక్కు, అక్టోబరు 4:—

సాలమను దీవులలోని బోర్గెను విల్లీదీవికిని పాయిజీ దీవికిని మధ్యనున్న సముద్రప్రాంతంలో విస్తరించియున్న జపానునావలపై ఆస్ట్రేలియను విమానములు టార్పెడోలను ప్రయోగించెను. 3 చిన్న జపాను క్రూయిజరులకున్నూ, రెండు జపాను వర్తకనావలకును దెబ్బతగిలెను. మిత్రమండలి విమానములలో ఒకటి కన్పించలేదు.

న్యూగినీ

ఆస్ట్రేలియనుసేనపురోగమనం

నైరృతి పసిఫిక్కు, అక్టోబరు 4:—

న్యూగినీదీవిలో ఒవెనుస్టాన్లీ పర్వతప్రాంతములలోని ఎఫోజివరకు మిత్రమండలి విమానాలు మరఫిరంగులతో కాల్చుచు జపాను సైనికులను తరిమివేసిరి. ఆస్ట్రేలియను సేనలు ఎఫోజీమీదుగా కకోడాపైపుకు 20 మైళ్లు ముందుకుపోయెను. కకోడాకనుమకు యింకా 7 మైళ్ల దూరములోనికి ఆస్ట్రేలియను సేనలువచ్చెను.

నాయిరోసేవద్దనున్న ఇనుపతాళ్ల వంతెనలో కొంతభాగమును ఆస్ట్రేలియను విమానాలు ఇటీవల బాంబులు వేసి ధ్వంసం చేసెను. తిరిగి జపానుసైనికులు దానిని మరమ్మతుచేసిరి. తిరిగి అది ధ్వంసం చేయబడెను. మూచోవద్దనున్న జపాను సేనలపై ఆస్ట్రేలియను సేనలు ఆకస్మికముగా దండెత్తెను. జపాను సైనికులలో 25 మంది నష్టమైరి.

మడగాస్కరులో అంగిరాబో ఆక్రమణ

లండను, అక్టోబరు 4:—

మడగాస్కరు దీవిలోని అంగిరాబోఅను పట్టణములో బ్రిటిష్ సేనలు ప్రవేశించి ఆక్రమించెను. ఆ బ్రిటిషుసేనలు ఉత్తరంగా ఉన్నటనానారివేనుండి వెళ్లెను.

నగరంలో విద్యార్థుల సమ్మె

విద్యార్థులవైకేసుపాయిదా

మద్రాసు, అక్టోబరు 5:—

గాంధిజయంతి సందర్భమున 10 మంది మెడికలు కాలేజి విద్యార్థులు అరెస్టుచేయబడినందులకు నేటిదినం మద్రాసు నగరంలోని విద్యార్థులు సమ్మె జేయుచున్నారు. మెడికలు కాలేజి, స్టాన్లీ మెడికలు కాలేజీలలో సమ్మె పూర్తిగనున్నది.

పచ్చయప్ప, చెంగల్వరాయనాయకరు కెక్కిలర్ స్కూలులలో హాజరైనవిద్యార్థులసంఖ్య తక్కువగనున్నది. పచ్చయప్ప కళాశాలలో ఇప్పుడు టరంపరీక్షలు జరుగుచున్నవి. హాజరయిన విద్యార్థులకు మాత్రము ఈపరీక్షలు జరుపబడుచున్నవి.

మద్రాసు మెడికల్ కాలేజి, స్టాన్లీ మెడికల్ కాలేజీల విద్యార్థులు నేడు సమ్మె చేయుచున్నారు. వీరు ఇవాళ హాజరు శాని చోహాజరు పట్టీలనుండి వీరిపేర్లు తొలగించివేయబడు నని నోటీసు బోర్డులందు ప్రకటించబడెను. మద్రాసు మెడికల్ కాలేజి వెలుపలనూ, బయటనూ పోలీసు బందోబస్తు జాగ్రత్తగనుండెను. ఉదయం 8 గంటల నుండి విద్యార్థులు ఆవరణవెలుపల త్రివర్ణపతాకములు ధరించి తిరుగుచుండిరి. అందు 4 గురు విద్యార్థులను పోలీసులు పట్టుకొని పూలాంగడి పోలీసు స్టేషనుకు తీసుకొనిపోయి వదలిపెట్టిరి. అయిదవవిద్యార్థి శ్రీ సి. పి. సోమయాజులు అనునతనిని ఇంకను కష్టడిలో నుంచివారు.

స్టాన్లీ కాలేజి

స్టాన్లీ కాలేజి వెలుపలగూడా సాయుధ పోలీసులు, సార్జంటులు ఉండిరి. విద్యార్థులు హెచ్చుమంది బడికి పోలేదు. శ్రీ ఎం. ఆర్. చంద్రశేఖరన్ అను విద్యార్థిని పోలీసులు నిర్బంధపూర్వకముగ దుంచిరి. ఇంకో ఇద్దరిని పట్టుకొని వదలివేసిరి.

వెల్లలాజికల్ స్కూలులో సమ్మె

విద్యార్థులు బడికిరానిచో పేర్లు కొట్టివేయబడునని వెల్లలాజికల్ స్కూల్ ప్రిన్సిపాల్ 3 వ తేదీ నోటీసు బోర్డులో వేసెను. అందుకు అసమ్మతి తెలుపుటకు అబడివిద్యార్థులు బడికిపోలేదు.

మెడికలు విద్యార్థి కేసు వాయిదా

గాంధిజీ జన్మదినోత్సవం నాడు ఊరేగింపు జరిపారనే నేరానికై అరెస్టు చేయబడిన శ్రీ గణేశన్, కృష్ణమూర్తి మున్నగు 10 మంది మెడికలుకాలేజి విద్యార్థులపై కేసులను రెండోరాజధాని మేజస్ట్రేటు శ్రీ ఏ. దొరైరాజ్ గారు యీ దినం విచారణకు తీసికొని డిఫెన్సు సాక్షులను విచారించుటకు గాను కేసును ఈనెల 7 వ తేదీ మధ్యాహ్న 2-30 గంటలకు వాయిదా వేసిరి.

మదరాసు మెడికలుకాలజి

మదరాసు, అక్టోబరు 4:—

మదరాసు మెడికలుకాలేజి విద్యార్థులు జనరలు ఆసుపత్రిలో ప్రవేశించరాదని మొన్నటిరోజున ఆసుపత్రి సూపర్నింటు చేసిన ఉత్తరవును అతడు నిన్న మళ్లీ రద్దు చేసెను.

అఖిల భారత పత్రికా సంపాదకుల సభ

పత్రికలవైనిర్బంధముల ఖండన

ఆహ్వాన సంఘాధ్యక్షుని ప్రసంగం

బొంబాయి, అక్టోబరు 5:—

నేడు యిచట సమావేశమైన అ. భా. పత్రికా సంపాదకుల ద్వితీయ సమావేశం సన్మానసంఘాధ్యక్షులు బి. జి. హార్నిమను గారు ప్రతినిధులకు స్వాగతము సంగుచు, పత్రికలపై విధింపబడిన నిర్బంధములను ఖండించిరి. వార్తలను ప్రచురించుటకు ముందు పరిశీలన జేయుటను ప్రతిఘటించుచు ప్రెస్ అడ్వైజరీ పద్ధతి బాగుగా పనిచేయుచున్నట్లు తమ అభిప్రాయమును దెల్పిరి. కొన్ని రాష్ట్రములలో అదియు యుక్తముగ పనిచేయుటలేదు. ప్రభుత్వమువారు రష్టిదేర్పాటులను తమకు అనుకూలంగా ఉన్నంతవరకు పనిజేయనిచ్చుటలు గాన్పించును. దేశములో పత్రికలన్నియును యెక్కడైనను యెప్పుడైనను యీ ఒడంబడికను రద్దుజేయ ప్రయత్నములు జరుగకుండ తగ్గచర్య దీసుకొనుట విధియని వారు చెప్పిరి.

వివిధ రాష్ట్రములనుండియు నూర్గురు సంపాదకులు సభకు వచ్చిరి.

సభకు హిందూ సంపాదకులు శ్రీ కే. శ్రీనివాసన్ గారు అధ్యక్షత వహించిరి.

నె 22 రు. తెనాలి అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ తెనాలి

నోటీసు

ఈ దిగువ దాఖలా మొత్తములు వారివారి చిరునామాలు తెలియకపోవుట చేతను చనిపోయినవారి వారస బాధ్యస్తులు తెలియకపోవుటచేతను చాలాకాలమునుండి బట్వాడాగాక యీ బ్యాంకుయొక్క అనామతు లెక్కలలో నిలచియున్నవి. గనుక యీ చిరునామాలు కలవారుగాని లేక వారి వారి వారస బాధ్యస్తులుగాని యీ బ్యాంకు యొక్క బోర్డువారికి తృప్తికరమయిన రీతిగా వారి వారి హక్కులను దృఢపర్చుకొనుచు యీ మొత్తములను ది 30-10-42 లోగా కోరనిచో అట్టి మొత్తములను యీ బోర్డువారు యీ బ్యాంకుయొక్క క్షేమ నిధికి కలుపుకొందురు. ది 30-10-42 తారీఖు తరువాత యీ బ్యాంకుకు చేరు క్లయిములు అంగీకరింపబడనేరవు. ఈ ప్రకటన కగు ఖర్చులు దామాషా ప్రకారము ప్రతి అయిటము నుండి మినహాయింపబడి మిగతా మొత్తములే బట్వాడా చేయబడును.

నస్పెన్సు నెం.	పేరు	మొత్తం రు.అ.పై.
3	భట్టిప్రోలు వెంకటకృష్ణ నారాయణశాస్త్రి	0-10-0
5	ముంజులూరు లక్ష్మీకరసమ్మ	0- 1-8
6	పినపాటి చిన మృత్యుంజయ అయ్యవారి కంపెనికి గాను, తాడంకి వెంకయ్య	1- 4-1
7	పింగళి పేరమ్మ	0-2-10
8	ఇప్పగుంట మల్లయ్య, యీ కొండయ్యగార్లు	0- 1-4
10	యెల్లేపెద్ది వెంకటసుబ్బారావు	0- 1-4
12	కుబ్బార్తమ్మ	0- 4-4
13	అబ్దుల్ అజీజ్ సాహేబ్	0- 9-7
14	సైద్ అబ్దుల్ రహిమాన్ సాహేబ్	0- 0-9
15	నారుమంచి నాగేశ్వరం	0- 0-8
17	మానేజరు స్వదేశిసాపు	0-13-7
21	బి. గురుస్వామిశాస్త్రి	0- 1-9
54	భట్టిప్రోలు లక్ష్మీనారాయణ	0- 8-0
61	ఆర్. సుబ్బలక్ష్మి అమ్మాళ్, ఆర్. కె. యజ్ఞరామయ్యగారు	6-11-0
76	తెనాలి నేషనల్ యడ్యుకేషన్ ఫండు	1- 1-4
78	జట్టి అంకినేను	2- 5-4
79	తూములూరు వెంకటకృష్ణారావు	0- 3-8
81	కే. యస్. సత్యమూర్తి	2- 2-8
82	మైలా ఆంజనేయులు	1- 2-2
83	మరుసుపల్లి వెంకట సుబ్బారావు	2- 6-3
95	లేటు అబ్బూరి జగన్నాథం	8-15-0
100	ఏలూరు వెంకట రమణారావు	0- 0-4
107	అళహరి శేషాచలం	3- 9-2
111	సౌదాగర్ ఇస్మాయిల్ బేగ్ సాహేబ్	4- 0-0
121	మన్నెపల్లి వెంకటేశ్వర్లు	2- 0-0
128	పిల్లి అమ్మాయి	1- 0-0
129	పిల్లిముత్తాయ	1- 0-0
133	పొమగాజు నారాయణరావు	2-2-11
135	లేటు చింతానరహరి	2- 0-0
136	కొత్తపల్లి సుబ్బారావు	0- 9-5
139	తోట వెంకయ్యభార్య వీరమ్మ	3- 0-0
140	హుశేన్ ఖాన్	1- 0-0
151	కలిపురపు వెంకటకృష్ణారావు	1- 0-8
161	లేటు సంకాస్వామి వరపు వెంకటరత్నం	16-0-0
165	అల్లాడి జగన్నాథశాస్త్రి	2- 0-0
168	పొన్నాడ శివరామ కోటేశ్వరరావు	4- 0-0
169	మహమ్మదు గాలబ్ సాహేబ్	3- 0-0
172	లేటు కేశనం కోటయ్య	2- 0-0
174	విశాన్నెల్లూరు సుబ్రహ్మణ్యశర్మ	2- 0-0
178	యిబ్రహీం ఖాన్	3- 0-0
180	లేటు కొలగాని వెంకటరెడ్డి	6- 0-0
183	శిఖా పున్నాయ	1- 0-0
185	సేలటూరు నరసింహాచార్యులు	1- 0-0
187	యెనుబర్తి బాలాయి వరపు సేతు	1- 0-0
188	లేటు కందిపాటి వెంకయ్య	2- 0-0
193	అబ్దుల్ రహీం సాహెబ్	1- 0-0
195	భృగుబండ హనుమంతరావు	1- 0-0
196	సౌదాగర్ మహమ్మదు షిలేమాన్ సాహేబ్	5- 0-0
198	మద్దిసేని కోటయ్య	1- 0-0
199	లేటు షేకు ఫరీద్ సాహేబు	2- 0-0
201	లేటు నందిరాజు చంద్రశేఖరం	1- 0-0
203	కొడవటిగంటి గోపాలకృష్ణయ్య	0-12-8
209	సంగపు సంగయ్య	0-9-10
214	మునిపల్లె వెంకాయ	4- 5-0
217	జొన్నవిత్తుల రామావధానులు	1- 5-0
231	పెమ్మరాజు వెంకటచలం	1-15-0
232	గుడిసేవ పార్థసారథి	3- 4-0
235	లేటుకస్తూరి వెంకటరమణయ్య	3- 4-4
236	మహాజాజి బి. బి.	2- 3-9
240	ఉల్లి బసవయ్య	0- 0-9
243	కూచిభొట్ల చినపురుషోత్తం	1- 4-2
245	సురభి తులసీదాసునాయుడు	2- 8-3
247	పసుపులేటి వెంకటస్వయ్య	1- 1-6
251	అగర్వాల్ శివలాలు	5-14-4
252	పాతూరి చిట్టిరోశయ్య	0- 3-2
253	దాకనబోయిన అంజయ్య	2- 8-2
259	పుచ్చా వెంకటకృష్ణశాస్త్రి	2- 8-3
277	పిసిపాటి సీతారామస్వామి	0-12-6
279	మేళ్ల చెర్వు శేషయ్య	0- 2-9
297	జొన్నలగడ్డ లక్ష్మీవరసమ్మ	0-1- 0
328	నల్లపాటి రాఘులు	2-9-11
327	సేలటూరి వీరరాఘవాచారి	4- 1-8
328	గాజుల చినరెడ్డియ్య	1- 5-7
329	యాబలూరి వెంకట్రామయ్య	1- 5-4
345	కురుగంటి నాగభూషణం	1- 8-0
348	రావి నాయుడమ్మ	1- 5-0
349	ఆరణి సుందరావు క్రిష్టారావు	5- 1-0
351	తాడంకి వెంకయ్య	0- 0-4
354	లేటు సయ్యదు అమీర్ వుద్దీన్ సాహెబు	10-0-0
357	అబ్దుల్ అజీసాహెబా	1-11-4
358	పర్వతనేని వీరయ్య	1- 0-0
359	చుండూరు నారాయణరావు	0- 2-6
360	యంగ్ మెన్ ప్రోగ్రెసివ్ యూనియన్ తెనాలి	0- 2-6
361	పాములపాటి వెంకటకృష్ణయ్య చౌదరి	0-10-0
362	నాట్యసభ కండక్టరు నందూరు శేషాచార్యులు	0- 2-7
364	పరచి రామకోటయ్య	0- 0-8
365	కావూరి ఆంజనేయులు	0- 0-9
366	తాడేపల్లి నాగభూషణం	0- 1-8
368	లేటు మట్టెగుంట వెంకటరమణయ్య	0-10-10
370	పొత్తూరి శ్రీరాములు	0- 0-3
371	దేవళ చినక్రిష్టయ్య	2- 7-2
372	సోమంచి సుబ్రహ్మణ్యశర్మ	0- 1-1
374	మతుకుమల్లి జానికమ్మ	1- 6-0
375	పత్రి రామయ్య	0-12-5
376	యల్లంరాజు సుబ్రహ్మణ్యం	0- 1-0
377	ప్రభల బ్రహ్మానందం	0- 1-7
378	పోలేపెద్ది రామకృష్ణయ్య	0- 1-1
379	వంగల వెంకటనారాయణప్ప	0-10-8
385	బి. మాధవరావునాయుడు	0- 0-6
386	ఆముదాలపల్లి భావనారాయణ	0-12-9
388	దెందుకూరి పానకాలశాస్త్రి	0- 0-8
389	లేటు వడ్లమూడి పూర్ణచంద్రరావు	0- 1-0
390	సందేపూడి వెంకటప్పయ్య	0- 2-0
391	తూములూరు మహాలక్ష్మమ్మ	0- 2-9
392	తోట పేరమ్మ	0- 2-6
393	తురిమెళ్ల వెంకట బసవయ్య	0-8-10
394	పర్వతం పర్వతవర్ధని	8-15-9
395	వడ్లమూడి వెంకటరత్నం	1- 6-6
397	భట్టిప్రోలు పార్వతమ్మ	0- 0-9
398	ఆర్. సుబ్బలక్ష్మి అమ్మాళ్	0-13-2
399	తాడేపల్లి వెంకటప్పయ్య శాస్త్రి	1- 8-9
400	పేమూరు సూర్యనారాయణ శాస్త్రి	0- 8-4
401	చావలి సుబ్రహ్మణ్యశాస్త్రి	0- 6-1
403	తల్లావఝుల మహాలక్ష్మమ్మ	0-12-6
404	తూనుగుంట్ల సుబ్బారావు	0- 1-4
405	తూములూరు చిన్న పురుషోత్తం	0- 0-7
406	కాకర్లమూడి వేంకట హనుమంతరావు	6-13-4
407	పురుతా సాక్షయ్య	0- 8-7
408	తోకచిచ్చు నరసింహంగారి కుమారుడు సుబ్రహ్మణ్యం	1- 4-4
410	మద్దూరి సత్యనారాయణమూర్తి	0- 4-7
413	క్రొత్త వెంకటప్పయ్య	0- 2-2
414	బండ్లమూడి క్రిష్ణయ్య	0- 0-6
416	ముచ్చేళ్ల వెంకటసుబ్బారావు	0-15-3
417	తూములూరు మహాలక్ష్మమ్మ	0- 2-5
418	వేమవరపు వెంకటచలపతిరావు	1- 1-3
421	తురగా సూర్యారావు	0- 1-0
424	శ్రీహనుమాన్ లాటరీ డైరెక్టరు	1-2-10
430	దోనెపూడి కామేశ్వరరావు	2- 4-0
432	మహాకాళి వెంకటకృష్ణయ్య	0- 5-3
433	మేకల మహాలక్ష్మి	1- 0-2
437	బొంత సూర్యనారాయణ	3- 0-0
440	ములుగు దక్షిణామూర్తి అయ్యవారు	4- 8-0
445	దేవరపూడి జోగి సూర్యప్రకాశరావు	0-12-0
450	మరుసుపల్లి వెంకటసుబ్బరావు	15-5-3
452	గణపవరపు వెంకటసుబ్బయ్య	7- 3-3
455	రెవరెండు జార్జి రాయమహాన్ దొరవారు	55-12-2
461	జొలిశెట్టి శ్రీరాములు	1- 5-8
465	తూములూరు వెంకటకృష్ణారావు	1- 9-1
466	పినపాటి చింతాయ కొడుకు పోతాయ	2- 0-5
471	షేక్ హూలా సాహెబు	1- 9-3
475	పురమాకమలనాభుడు	0- 7-2
478	పుచ్చా వెంకటకృష్ణశాస్త్రి	0-12-0
479	తాటిపర్తి వీరాస్వామి	0-10-9
483	కోటంరాజు లక్ష్మీనరసమ్మ	3-12-4
486	పట్నాల చిదంబరం	0-12-0
493	నందం సుబ్బారాయుడు	0-10-10
497	కాజ వెంకటనారాయణ	1- 8-0
499	దిడ్లి యాకోబు	0- 6-0
502	మట్లపూడి పీతురు	1- 1-6
504	కంచిభొట్ల నానుమయ్యరావు	0-14-5
507	తుమ్మల రంగయ్య	0- 4-9
508	రాచపూడి వెంకటరత్నం	0-14-5
511	గుండవరపు వెంకట్రాయుడు	2-0-10
512	మద్దాలి లక్ష్మీదేవమ్మ	0- 7-2
513	అబ్దుల్ మజీద్ ఖాన్	0- 7-0
515	దిడ్లి యోసోఫ్	0- 7-2
524	మూలుగు నాగమ్మ	2- 5-9
525	గుండవరపు శ్రీరాములు	0-8 -0
527	బిట్రా సత్యనారాయణ	0-10-2
528	ద్రోణాదుల సుబ్బారాయుడు	0- 6-5
529	మద్దిరాల రామమూర్తి	0- 2-5
531	మానూరు రుక్మిణమ్మ	0-12-6
534	లేటు పినపాటి వెంకాయ కొడుకు పోతాయ	8- 8-9
535	పినపాటి నాగాయ కొడుకు పాపాయ	1- 3-6
536	పినపాటి బుచ్చాయ కొడుకు కోటాయ	0-10-1
537	గొల్లపూడి నరసింహారావు	0- 6-7
538	వేదాంతం హనుమాయమ్మ	1- 4-3
543	మల్లాది సీతారామశాస్త్రి	0-13-10
545	కరేటి సుందయ్య	0-1-10
547	మహమ్మద్ గయాసుద్దీన్ వరపు జమాదారు	0-11-4
549	తాడిబోయిన గురప్ప	2- 0-5
560	అత్తోట లక్ష్మీవరప్రసాదరావు	0- 7-2
563	పైతా కోదండరామయ్య	2- 4-0
564	మేడూరి నారాయణ	0- 1-8
568	కొమ్మూరి వెంకట్రామయ్య	4-12-9
576	లేటు రాయప్రోలు ముకుంటి శాస్త్రి	2-13-7
578	బుర్రా పూర్ణయ్యశాస్త్రి	1- 2-9
579	మట్టేగుంట కుటుంబరావు	0- 6-0
581	రామిశెట్టి కోటయ్య	0-14-5
582	పినపాటి వెంకాయ కొడుకు కోటాయ	0- 7-2
584	మహమ్మదు మస్తాన్	3-11-0
593	ప్రభల సూర్యనారాయణ	15-5-4
594	పోలూరు గోపాలరావు	14-0-0
597	వంకమామిడి వెంకటరత్నం	1- 7-0
599	కడముత్తూరు రామయ్య	0- 5-9
600	తాడిపర్తి శ్రీరంగనాయకులు	0-11-6
602	పినపాటి ముత్తాయ	0- 5-9
604	పిల్లలమర్రి వెంకటశివనాగేశం	0- 8-7
606	కంచిభొట్ల వెంకటప్పయ్య	0- 4-2
608	మహాజాజి బి. బి.	0-2-11
609	గంపా పెదసంగయ్య	0-13-0
610	వంకమామిడి శీతారామయ్య	0- 1-6
611	నందిరాజు సుబ్బారావు	0- 1-6
612	కొమరాజు భానుమూర్తి	0-2-11
614	వి. శ్రీనివాసయ్యంగారు	0-2-11
615	శిరిపురపు శ్రీరాములు	0-2-11
616	వంకమామిడి సత్యనారాయణ	0- 2-7
619	పసుపులేటి వెంకటప్పయ్య	0- 1-6
623	తంగిరాల వెంకటేశ్వర్లు	0- 8-9
624	మేళ్ల చెర్వు శేషయ్య	1-6-10
625	పర్వతనేని వీరయ్య	0- 8-7
626	భువనగిరి కోదండపాణి	0-14-5
627	కంచిభొట్ల శివరామయ్య	0- 1-6
629	అక్కిదాసరి జాషువ	0-2-11
632	కోటంరాజు నరసింహారావు	0-11-0
633	పాతూరి చిట్టిరోశయ్య	0- 1-6
635	దానకబోయిన అంజయ్య	0-2-11
636	మహమ్మదు అబ్బాసు	0- 4-8
637	తాడిపర్తి పెదవెంకటస్వామి	0-11-6
638	మహమ్మదు జమాలుద్దీన్	0-14-5
640	పిల్లలమర్రి వెంకటహనుమాయమ్మ	1-12-9
641	పెమ్మరాజు వెంకటచలం	0- 5-9
642	పిసిపాటి సీతారామస్వామి	1-7-11
643	గుడిశేవ పార్థసారథి	0- 4-4
645	కాకుమాను సరస్వతమ్మ	0-2-11
646	అన్నంభొట్ల సూర్యనారాయణమూర్తి	0- 5-9
648	వంకమామిడి అప్పారావు	0- 3-0
649	యల్లాప్రగడ రామకృష్ణయ్య	0- 6-5
650	షేకు అల్లీసాహెబ్	0- 4-4
651	రాచాబత్తుల వెంకటరత్నం	6- 3-0
652	తురగా నరశింహారావు	0- 1-2
691	షేకు వజీరమ్మద్ సాహెబు	0-10-10
692	షేకుమదారు	2-11-6
716	వంకమామిడి వెంకటేశ్వర్లు	0- 6-7
7 8	షేకు మీరాసాహెబు	0- 7-2
780	లేటు నల్లబోతు లక్ష్మడు	0-14-6
788	అబ్దుల్ అజీజ్	1-13-3
792	లేటు మతుకుమల్లి రఘూత్తమశాస్త్రి	2- 3-7
831	యడం క్రిష్ణారావు	5- 7-6
837	మామిడిబత్తుల లక్ష్మీనరసయ్య	1- 4-0
842	పినపాటి వెంకట సుబ్బయ్య వరపు వీరభద్రశాస్త్రి	0-10-0
846	షేకు మదినా	0 -7-1
850	ఆంబటి వరదరాజులు	0- 1-8
859	లేటు పులిపాటి వెంకట సుబ్బయ్య	1- 0-8
861	ఉపద్రష్ట విశ్వనాథం	0- 1-3
879	కర్లపాలెం వెంకటనారాయణప్ప	0- 7-0
890	మామిడిబత్తుల లక్ష్మీనరసయ్య	10-0-0
924	భీమరాజు వెంకటరమణయ్య	5- 2-1
952	గోళ్లమూడి వెంకటసుబ్బారావు	15-0-0
979	తురగా బాలకృష్ణమూర్తి	8-12-0
985	వంకమామిడి సాంబశివరావు	0- 8-0
986	మన్నవ శంకరయ్య	0-10-0
1012	షేకు మోదీన్	3- 0-0
1013	గంగరాజు రామారావు	1- 0-0
1015	గుడివాడ రామకోటయ్య	1- 0-0
1232	వెంపటి నరశింహం	1- 4-0
,,	పిల్లలమర్రి ఆంజనేయులు	4- 2-0
,,	మన్నవ శంకరయ్య	2-14-0
,,	మారెమండ వెంకటరామానుజాచార్యులు	0-10-0
,,	మహమ్మదు యాకింబేగు	0- 4-0
,,	కోటంరాజు వెంకటదుర్గావర ప్రసాదరావు	6- 0-0
,,	షేకు కాశింబీవి	1- 8-0
,,	దెందుకూరి వెంకటేశ్వర్లు	0-12-0
,,	జొన్నలగడ్డ పున్నయ్య	3- 0-0
,,	కోపల్లె వుమాపతిరావు	1- 8-0
,,	బండారు కోటయ్య	0- 8-0
1279	శేలాక రామకృష్ణారావు	1- 0-0
1284	మొదలి విశ్వపతి	4- 8-0

కొమ్మూరు కాశీ విశ్వనాథం.
ప్రెసిడెంటు 22-9-42.

కోటపోలూరు ఉప్పుకొఠారులపై దాడి

అల్లూరులో అరెస్టు అయిన వారికి జామీను

ఆంధ్రదేశ పరిస్థితి

(మా విలేఖరులవద్దనుండి)

నెల్లూరు, అక్టోబరు 2:— నెల్లూరుజిల్లా సూలూరు పేటకు 5 మైళ్లదూరములో కోటపోలూరుగ్రామంలో డిస్ట్రిక్టుబోర్డుమెంబరుగారైన వేనాటి వెంకటరెడ్డి, చిలుకోటి రంగయ్యగార్ల నాయకత్వమున కొంతమంది ప్రభుత్వఉప్పుపరలో ప్రవేశించి ఉప్పుతీసుకుపోయిరి.

సెప్టెంబరు 27 న ఉప్పు సత్యాగ్రహ సందర్భములో సదరు కోటపోలూరులో అరెస్టుచేసిన 37 మందిమీద సాల్టుటాక్సు కెక్కను 74 క్రింద పోలీసువారు ఛార్జీషీటు పెట్టిన కేసులు 6 వ తేదీకి వాయిదా వేయబడినవి.

యం. హనుమంతరావు, యం. రాచప్పగార్ల మీద పోలీసువారు పెట్టిన కేసులు గూడూరు జాయింటు మేజస్ట్రీటుగారు 5 తేదీకి వాయిదా వేసిరి.

అల్లూరు ఖైదీలు జామీనుపై విడుదల చేయబడుట

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా అల్లూరుగ్రామంలో పోలీసుస్టేషన్ తగలబడ్డ సందర్భములో అరస్టుకాబడిన 12 మందిని జామీనుమీద విడుదల చెయ్యవలసినదిగా కావలి సబుడివిజనల్ మేజస్ట్రీటు కోర్టులో పెట్టిన పిటిషన్ సదరు మేజస్ట్రీటుగారు తోసివేసిరి.

పై వుత్తర్వుమీద నెల్లూరు సెషన్ కోర్టులో 12 మంది అపీలు చెయ్యగా బొమ్మశేషారెడ్డిని వేమూరు లక్ష్మయ్య బత్తెనరామకృష్ణారెడ్డిగార్లను జామీనుమీద విడుదల చేయుచు శేషన్నజడ్జిగారు వుత్తర్వుచేసిరి. మిగిలిన 9 మందిమీద పోలీసువారు ఛార్జీషీటు పెటుతామని చెప్పినందున తేపటికి వాయిదా వేసిరి.

నంద్యాలలో సోదాలు

అక్టోబరు 3:— కమ్యూనిస్టు పార్టి సభ్యులగు శ్రీయుత కోడి నరసింహంగారి గృహమును నిన్నటి సాయంత్రమున స్థానిక పోలీసువారు సోదా చేసిరి. ఆంధ్ర కమ్యూనిస్టు పార్టివారు గత మాసమున పంపియుండిన కొన్ని సర్క్యులర్లును, ప్రభుత్వమువారికి పంపియుండిన నివేదికల 2 ప్రతులున్నూ, కాంగ్రెసు నాయకుల విడుదలజేయవలసినదిగా గవర్నరు జనరల్ యిన్ కౌన్సిలువారిని కోరుచు 3 గ్రామముల ప్రజలచే సంతకమొనర్చబడి యుండిన మహజర్లును పోలీసువారు దీసుకొని వెళ్లిరి.

స్థానిక కాంగ్రెసు వాదియగు శ్రీయుత యాకంమహానందిరెడ్డిగారి గృహమున్నూ నిన్నటి సాయంత్రమున సోదాజేయబడెను. ఆక్షేపణకర మగునవి యేమియును దొరకలేదు.

బెజవాడ అరెస్టులు

అక్టోబర్ 3:— బెజవాడ నగరవీధులందు నిన్న సాయంత్రం కరపత్రములు వాలంటీర్లు పంచుచుండగా పోలీసువారువచ్చి ప్రజలను చెదరగొట్టి, అందు కంచుపిళ్ల పద్మనాభం, పగడాల సోమేశ్వరరావుగారలను అరస్టుచేసిరి. ఈరోజున కరపత్రములు పంచినందుకుగాను మేదర చింతయ్య పోతిన వెంకన్నగారలను అరస్టుచేసి ఈ మధ్యాహ్నం పగడాల కామేశ్వరరావు, మేదర చింతయ్య పోతిన వెంకన్నగారలను వదిలివేసి కంచుపిళ్ల పద్మనాభంగారిని మాత్రం రిమాండునందుంచిరి.

నరసారావుపేట అరెస్టులు

అక్టోబరు 2:— గుంటూరు కాపురస్తులు ఆమంచర్ల గోపాలరావుగారి ఘనూరు వారముదినములక్రింద పోలీసువారు పల్నాడుతాలూకా గురజాలలో అరెస్టుజేసి స్థానిక సబ్ జెయిలునం దుంచిరి.

చిలకలూరిపేట వాస్తవ్యులు తవ్వా శ్రీనివాసరావు అనే యువకుడు నిషేధకరపత్రములను పంచిపెట్టెనను నేరముక్రింద పోలీసువారు వీనిని అరెస్టుజేసి స్థానిక డెప్యూటీ కలక్టరుగారి యెదుట హాజరుపెట్టగా డెప్యూటీ కలక్టరుగారు గడచిన బుధవారమున వారికి 9 మాసములు కఠిన శిక్షను విధించిరి.

చిలకలూరిపేట వాస్తవ్యులు మరి యేడుగురు యిటీవల జరిగిన అల్లరులసందర్భమున అచ్చటి సబ్ రిజిస్ట్రారు ఆఫీసు దోపిడిజేసిరను నేరమునకు పోలీసువారు వారిని అరెస్టుజేసి స్థానిక డెప్యూటీ కలెక్టరుగారి వద్ద హాజరుపరచగా శ్రీ డెప్యూటీ కలక్టరుగారు వారందఱకు ఒక్కొక్కరికి ఒకసంవత్సరము చొప్పున మెన్నరోజున శిక్ష జెప్పిరి.

శ్రీ పత్రి అనంతరావుగారిని అనుమానముపై ది 13-9-42 తేదీన పోలీసువారు అరెస్టుజేసి, తిరిగి వీరిపైన యేవిధమైన నేరం మోపకనే షుమారు నాలుగురోజుల క్రింద వదిలిపెట్టిరి.

కాకినాడ

అక్టోబరు 3:— ఈ రోజు ఉదయము కోర్టులోకివచ్చి రాజీనామా పెట్టవలసిన దని కోరినందున కాకినాడ సబుజడ్జిగారు ఒక కాంగ్రెసు వాలంటీరును అరెస్టుచేయుటకు వుత్తరువు జారీచేసిరి.

శ్రీమతి కొల్లా కనకవల్లితాయారమ్మగారి విడుదల

తెనాలి, అక్టోబరు 3:—

తెనాలి సబ్ కోర్టులో నిన్నటిరోజున నిషేధకరపత్రములు పంచినందులకై అరెస్టుగావింపబడిన శ్రీమతి కొల్లా కనకవల్లితాయారమ్మగారిని సాయంకాలము వరకు పోలీసువారు నిర్బంధమునవుంచి విడుదలగావించిరి.

తెనాలి సబ్ కోర్టులో నిషేధకరపత్రములు పంచినందులకై నిన్నటిరోజున అరెస్టుజేయబడిన శ్రీ కిలారి సూరయ్య, శ్రీ భీమవరపు నరసింహారావు, శ్రీ మునగాల వేధా దక్షిణామూర్తి, శ్రీ యాబలూరి లక్ష్మీనరసింహారావుగార్లను పోలీసువారు సాయంకాలమువరకు స్టేషనులోనుంచి విడుదల గావించిరి.

శ్రీ ధూళిపాళ్ల కోటయ్యగారి అరెస్టు

తెనాలితాలూకా అనంతవరం గ్రామవాస్తవ్యులు కాంగ్రెసు ప్రచారకులును అగు శ్రీ ధూళిపాళ్ల కోటయ్యగారిని తెనాలి పోలీసువారు అరెస్టుగావించి సబుజైలులో నుంచిరి.

శ్రీ కంచర్ల మంగపతిరావుగారి అరెస్టు

తెనాలి వాస్తవ్యులును కాంగ్రెసువాదులగు శ్రీ కంచర్ల మంగపతిరావుగారిని తెనాలి పోలీసువారు అరెస్టుగావించి తెనాలి సబుజైలునం దుంచిరి.

నందిగామ

అక్టోబరు 3:— నందిగామతాలూకా కాంగ్రెసు సంఘము కార్యదర్శి, శ్రీ దేవాలబుచ్చి రామశేషయ్యశ్రేష్ఠి, పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసుసంఘము సంయుక్త కార్యదర్శి, శ్రీ అనుముల రామగోవిందశర్మగారు 1 వ. తేదీన వారి స్వగ్రామమగు కొణకంచిలో పోలీసువారిచే అరెస్టుచేయబడి, నందిగామ సబ్ జైలులో నుంచబడిరి.

అనంతపురం

అక్టోబరు 3:— నిన్నటిదినం మునిసిపల్ హైస్కూలులో స్కూల్ ఫైనల్ విద్యార్థులు కొందరు పరీక్షలకు హాజరుకాలేదని తెలిసినది.

కే. పి. గుప్తాగారికి 6 నెలలు శిక్ష

హైదరాబాదు, అక్టోబరు 5:—

తెలుగులో శ్రీ సుభాష్‌చంద్రబోసు జీవితచరిత్ర ప్రకటించినందులకు అణా గ్రంథమాల, సంపాదకుడగు శ్రీ కే. సి. గుప్తాగారికి చీఫ్ సిటీ మేజస్ట్రీటు, హైదరాబాదు డిఫెన్సు రూల్సుక్రింద నిన్న 6 నెలలు జిడిఖైదు విధించెను.

జాతీయ ప్రభుత్వము

(1-వ పేజి తరువాయి)

ముస్లిములు అన్నిపక్షాలవారూ ఏకాభిప్రాయులై వున్నారు. ఇలాంటితరుణంలో సహకారాన్నివుపేక్షించడంగాని, భాధ్యతాయుతులగు భారతీయనాయకుల సూచనలను నిరాదరించడంగాని మోయలేని భారాన్ని తలపైన పెట్టుకోటం వంటిది. ఇప్పుడు బ్రిటనుచేసే సహకారంమీదనే ఈ యుద్ధఫలితం యావత్తూ, ఇండియా బ్రిటనులభావి కూడా ఆధారపడి వుండవచ్చు."

ఈప్రకటనలో సంతకంచేసిన వారిలో 15 మంది బ్రిటిషుపార్లమెంటుసభ్యులున్నారు. వారిలో ముఖ్యులు: సి. జి. ఎమన్, డబ్లియు, జి. క్లోవ్, మారేప్రభువు, స్ట్రాబోల్గీ ప్రభువు, డబ్లియు. డోబీ, పెర్జ్, పాట్స్, రిచార్డు, కాపక్, లియొనార్డు, బార్నెస్, లాస్కీ, జి. డి. హెచ్. కోల్, బ్రెయిల్స్ఫర్డు, ఏ. శ్రీకమింగ్స్, (న్యూస్ క్రానికల్) సిడ్నీ ఎలియట్ (లైనాల్డ్స్ న్యూస్ సంపాదకుడు) లయొనల్ ఫీల్డెన్ (ఆబ్జర్వర్) ప్రొఫెసర్ హగ్సలీ, కింగ్స్లీ మార్టిన్, ఎడ్వర్డ్ థాంప్సన్, బింట్రింగ్ హాం, లియొనార్డ్‌వుల్ఫ్, ఎలిజబత్ డాడ్ బర్గీ, లేడీలేటన్, విక్టర్ గొల్లాన్జీమి, ఎడ్వర్డ్ హాల్టన్ (పిక్చర్ పోస్టు పబ్లిషరు, ఎడిటరు) కాంటర్ బరీడీన్, సర్ జాన్ మెయినార్డ్ సి. యి. యం. జోడ్, ఇంకా అనేకులున్నారు.

ఆదవానిలో లాఠీచార్జి

తెనాలితాలూకాలో వెక్కు అరెస్టులు

ఆంధ్రదేశంలో గాంధిజయంతి ఉత్సవాలు - అరెస్టులు

(మా విలేఖరులవద్దనుండి)

ఆదవాని, అక్టోబరు 3:—

నిన్నటిదినము ఆదవానిలో హైస్కూలు విద్యార్థులును, ప్రాత విద్యార్థులును కలసి గాంధిగారి పటమును బండిలో ఊరియందు, ఊరేగించుచూ జాతీయగీతములను పాడుచు జయజయధ్వానములు గావించుచూ ఉత్సవమును జరిపించుచూ, మరాపు పెద్దబజారు మీదుగ బోయిరి. పోలీసుస్టేషనుకు 10 గజముల దూరములో పోలీసువారు ఉత్సవమును చెదరగొట్టి, విద్యార్థులను లాఠీలతో గొట్టి, 21 మంది విద్యార్థులను అరెస్టుగావించిరి.

నేటిదినం ఉదయం పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్లు లక్ష్మీనరసింహం, దత్తాత్రేయులు నాయుడుగార్లు అరెస్టుగావింపబడిన విద్యార్థుల ఇండ్లను సోదా జేసిరి. గానియేమియు దొరికినట్లు కనబడలేదు. కొందరి విద్యార్థులకు మాత్రము మంచి దెబ్బలు తగిలినట్లు దెలియుచున్నది.

కారెంపూడి పంచాయితీబోర్డు ప్రెసిడెంటు అరెస్టు

కారెంపూడి పంచాయితీబోర్డుప్రెసిడెంటు శ్రీ కామరాజు లక్ష్మీనరసింహారావు, మరియు నిరువురు కాంగ్రెసుపార్టీ వారిని గాంధిమహాత్ముని జయంతి వుత్సవముల విషయమై యేర్పాట్లు జేయుచున్నారను కారణముచే క్రి. ప్రా. కోడు 151 సెక్షను క్రింద పోలీసువారు అరెస్టుజేసి మొన్నటిరోజున స్థానిక సబ్ జెయిలుకు తీసుకొని వచ్చిరి.

తెనాలితాలూకా కాంగ్రెసు ప్రచారకుల అరెస్టు

తెనాలి, అక్టోబరు 3:—

తెనాలితాలూకా అనంతవరం గ్రామములో నిన్నటిరోజున గాంధిమహాత్ముని జయంత్యుత్సవ సందర్భంలో జాతీయ

అన్నిరాష్ట్రాలలో గాంధి జయంతి

—:(:)—

బొంబాయిలో 44 మంది స్త్రీల అరెస్టు

ఉత్సవాలు - సభలు - అరెస్టులు

బొంబాయి, అక్టోబరు 4:—

నేడు ఉత్తరభాగంలో గాంధి జయంతి ఊరేగింపు జరిగింది. 44 మంది స్త్రీలను మరి కొంతమంది పురుషులను అరెస్టుచేశారు.

మెరీనుడ్రైవులో వక పూరేగింపులో యిద్దరిని అరెస్టుచేశారు. (అ. ప్రె.)

గుడ్డివాని నరెస్టుచేయుట

పూనాకు చేరువనున్న చిందాలో నిన్న సాయంకాలం పూరేగింపు జరిపినందుకు వక గుడ్డివానిని మరి 7 మందిని అరెస్టుచేశారు

పూనా

పూనాలో నేడు వక కళాశాల యువతి, వకబాలుని మరివకనిని అరెస్టుచేశారు.

అహమదాబాదులో వానరసేన దినము

నేడు అహమదాబాదులో చాలామంది చిన్నచిన్న బాలురున్ను బాలికలున్ను వానరసేన దినము ఊరేగింపులను జరిపారు. ప్రతి పేటలోను వేరు వేరు జట్లవారు పూరేగింపులను జరిపారు. పోలీసువారు కనపడగానే యీ బిడ్డలు పారిపోయేవారు.

పోలీసువారిమీద ద్రావకమును పోయుట

అహమదాబాదుకు చేరువనున్న సారంగపూరులో యీవాళ పగలు 11 గంటలప్పుడు వకడు పోలీసువారిమీద ద్రావకమును (స్పిరిటు) చల్లాడు. వారిలో ముగ్గురికి వళ్లు కాలింది. వారిని హాస్పిటలుకు పంపారు.

వేలారులో అరెస్టులు- అహమదాబాదు జిల్లాలో వేలారు గ్రామంలో నిన్న సాయంకాలం పూరేగింపు జరిగింది. పోలీసువారు లాఠీఛార్జీ చేశారు. నలుగురిని అరెస్టుచేశారు.

నాగపూరు

నాగపూరు, అక్టోబరు 4:—

విలాసపూరు— ఇక్కడ పూరేగింపు జరిపినందుకు ముగ్గురు విద్యార్థులను మరి యిద్దరిని అరెస్టుచేశారు.

87 మందిని అరెస్టుచేయుట

బెల్గాం—మొన్నను యిక్కడ 87 మంది విద్యార్థులను అరెస్టు చేశారు. ఇక్కడ ఆనాడు హరటాలు జరిగింది. నగర సంకీర్తనము జరిగింది. తిలకుచవుకులో కాంగ్రెసు పతాక వందనం జరిగింది. అరెస్టుచేయబడిన 87 మందిలోను 25 మంది స్త్రీలు.

నిపానీ— బెల్గాంజిల్లాలో నిపానిలో మొన్న గణపతిరావు కదం, మాధవరావు రణదేవుగార్లను అరెస్టుచేశారు.

మదనూడు—మొన్న నిక్కడ హరటాలు జరిగింది. విద్యార్థులను యితరులను మొత్తం 24 మందిని అరెస్టుచేశారు.

షోలాపూరు, అక్టోబరు 4:—

ఇక్కడ చాలామంది దుకాణాలను మూసేశారు. ఇద్దరుస్త్రీలను అరెస్టుచేశారు.

శాంగ్లీ

అలంకరించబడిన యెడ్లెబండిలో మహాత్ముని పటమునుంచి పూరేగించారు. గాంధి చౌకువద్ద పూరేగింపు ముగిసింది.

లతూరు

లతూరులో పూరేగింపులో 5 మందినిన్నీ, అమినుకచేరివద్ద సత్యాగ్రహం చేసినందుకు ఒకనిని నిన్న అరెస్టుచేశారు.

నాసిక

నగరసంకీర్తనంజరిగింది. కొందరుస్త్రీలు కచేరీలవద్దను పాఠశాలల వద్దను పికెటింగు చేశారు. వారిని పోలీసువారు అరెస్టుచేశారు. హరటాలు జరిగింది.

విద్యార్థుల విడుదల

దెంపహూరు సెంట్రలుజెయిలులో వుంచబడిన 23 మంది విద్యార్థులను, 2 వ తేదీని వదిలేశారు.

పంజాబు:

జామీనుమీద విడుదల

గుజరనువాలాలో ఊరేగింపు జరిపినందుకు ప్లీడరు దేవరాజు, హరి జనసింగార్ల మీద కేసు చేయబడెను. వీరిని జామీను మీద వదలవలెనని జిల్లాజడ్జీ వుత్తరువు చేశాడు. వీరిద్దరున్ను కమ్యూనిస్టులు.

సిలహాటులో అరెస్టులు

సిల్హాటు, అక్టోబరు 4:—

సిల్హాటుకులపురాలో 2వ తేదీని పోలీసువారు చాలా యిళ్లను సోదా చేశారు ఇక్కడ నమీనచంద్రహైస్కూలు సయిన్సు టీచరును, ఒక ఫార్మసీ యజమానిని మరి 7 మందిని అరెస్టుచేసి రిమాండులోవుంచారు.

బొంబాయిలో బాంబు ప్రేలుడు

మరికొన్నిచోట్ల సమష్టి జరిమానాలు

బొంబాయి, అక్టోబరు 4:—

వాడీబందరులో డుసే మధ్యాహ్నము వక బాంబుపేలింది. ఒక మహారాష్ట్రీయునకునికి ప్రమాదకరములైన గాయాలు తగిలాయి. అతడు ఆనాడురాత్రి హాస్పిటలులో చనిపోయాడు.

అహమదాబాదు-వెనక మ్యునిసిపలు కవున్సిలరుగా వుండిన రమణికలాలుషేరు దలాలుగారిని యీ వాళ అతనియింట్లో అరెస్టు చేశారు.

నిన్నరాత్రి ఘీకాంతాలో వకయింటిని సోదాచేశారు. ఆ యింట్లోవున్న వకరిని అరెస్టుచేశారు. అతడు ఆహరరుపార్టీకి చేరినవాడు.

నేడు సాయింకాలం ఘానస్వాలో వకడీసంపులో వకడు పోలీసు లారీమీద సోడా బుడ్డిని విసిరాడు. వాడిలో 7 మందిని పోలీసువారు అరెస్టుచేశారు.

పత్రికా కార్యాలయం సోదా

నాగపూరు, అక్టోబరు 4:—

ఖాండ్వా- నేడిక్కడ ఆగమిక పత్రిక కార్యాలయమును పోలీసువారు సోదాచేశారు.

స్థానికసంఘాలసభ్యుల రాజీనామాలు

సీయోని మధ్యరాష్ట్రాలలో పి యోనీలో కే. ఎన్. భార్గవగారు లోకలుబోర్డు అధ్యక్షుతనున్ను శ్రీమతి రాధాబాయి జతారు సతిగారు మ్యునిసిపలు సంఘ సభ్యతనున్ను రాజీనామాల నిచ్చారు. ఇక్కడ మొన్నటి నుండి 6 వ తేదీ వరకు 144 వ సెక్షను అమలులో పెట్టబడెను.

నాటుబాంబు దొరుకుట

లక్నో, అక్టోబర్ 4:—

లక్నోకు 7 మైళ్ల దూరంలో వున్న కకోరీగ్రామంలో లక్నో పోలీసువారు ఒక యింటిని సోదాచేశారు, గడ్డిమేటిలో ఒక నాటుబాంబు దొరికింది. ఆ యింటిలో వున్న వారిని అరెస్టుచేశారు.

రు. 50000 లు సమష్టి జుర్మానా

ఆగస్టునెలలో అలహాబాదు నగరంలో వక ప్రాంతంలో ప్రజలు గావించిన అల్లరులకుగాను యీ ప్రాంతంలోని ప్రజలకు రు. 50000 లు జుర్మానా వేయబడుననియు ముస్లిములున్ను, ఏ. ఆర్. పి శాఖవారున్ను, సివిలుగార్డులున్ను ప్రభుత్వోద్యోగులున్ను దీనిని చెల్లించ నక్కరలేదనియు ప్రభుత్వమువారు నిర్ణయించినట్లు లీడరు పత్రికవ్రాసినది.

బాంబులు ప్రేలుట ఆయుధములు దొరుకుట

పోలాపూరు-తర్తికా పోలీసు స్టేషనువద్ద వక బాంబున్ను, శుక్రవారపుపేటలో ధానుగల్లీలో వక బాంబున్ను పేలాయి. ఎవరికీ గాయాలు తగులలేదు.

పోలాపూరునగరం పోలీసువారు యేకకాలంలో 2 యిళ్లను సోదాచేశారు. 15 ఖయిజార్లు, కొన్ని గొడ్డళ్లు, ప్రేలుడు వస్తువులు, గాజుముక్కలు మొదలైనవి దొరికాయి. ఇంకా యెవరినీ అరెస్టుచెయ్యలేదు. పోలాపూరు హరిజన సేవక సంఘ కార్యదర్శి పకనికరుగారిని అరెస్టుచేశారు.

బీహారు

పాట్నా, అక్టోబరు 4:—

బీహారుప్రభుత్వంవారి క్రింది ప్రకటన గావించుచున్నారు. పాట్నాలో గార్డెనుఘానులో కొందరు 2 తేది రాత్రి పైస్కూలు రికార్డులను తగులబెట్టారు.

సెప్టెంబరునెల 29 తేది పిలావో పోలీసు సబ్ ఇన్ స్పెక్టరు సూర్యదేవ సింగు అనే స్కూలు మాస్టరు యింటిని సోదా చేశాడు. అల్లరులను జరిపిస్తున్న సంఘసభ్యులపేర్ల పట్టిక గల ఒక నోటుబుక్కును సైక్లోస్టయిలు తీయబడిన విప్లవకరపత్రాల కట్టలున్ను దొరికాయి. ఆనోటుబుక్కులో వున్న పేర్లు కలవారిలో యిద్దరిని అరెస్టుచేశారు. వారిలో ఒకరు ఒక పాఠశాలకు అధికారిగా వున్నాడు. అతడు విప్లవ కరపత్రమును పాఠశాల సుమాస్తాచేత సైక్లోస్టయిలు తీయించాడు.

రైలు మార్గాలను కాపాడుట

మహాబాదు—రైలుమార్గమునకు చేరువనున్న గ్రామాల ప్రజలలో బాధ్యత గల కొప్ప కుటుంబాలవారు చాలామంది రైలు మార్గాలను కాపాడుటకు పూనుకొంటున్నారు.

లక్షరూపాయిలు సమష్టి జుల్మానా

మాంఘీరుజిల్లాలో సూరజగరు, తరపూరు, ఖరగపూరు తాణాలలో చాలా గ్రామాల మీద రు 73000 లున్ను, పహబాదు జిల్లాలో బరహరాతాణాలో బరహర గ్రామంమీద రు 2500 లున్ను దర్భంగ జిల్లాలో బేనీపట్టీ, జల్లీ, దర్భంగ, సదరు తాణాలలో కొన్ని గ్రామాల మీద రు 25000 లున్ను మొత్తం రు 100500 లు సమష్టిజుర్మానా వేయబడెను. ఈ గ్రామాలవారు శాంతిక్రమాలకున్ను ప్రజల రక్షణకున్ను భంగకరములైన చాలా దౌర్జన్యములను చేశారు- అని బీహారు గెజెటులో ప్రకటించబడెను.

ముజఫర్‌పూరు—ప్రభుత్వమునకు ప్రజల సహాయము - ముజఫరుపూరు జిల్లాలో సెదరు, హాజీపూరు సబుడివిజనులలో ప్రజలు సభలను చేశారు. సభలకు మిక్కిలి హెచ్చుమంది వచ్చారు. శాంతిని నెలకొల్పుటలో తాము దొరతననువకు సహాయము చేస్తామని యీ సభలవారు ప్రకటించారు.

ముజఫరుపూరులో మునిసిపలు కమీషనరుగా పనిచేసిన అచ్యుతానందచక్రవర్తిగారింట్లో చాలా నిషిద్ధకరపత్రాలు దొరికాయి. అతనికి రెండేళ్లు కఠినశిక్ష వేయబడెను. మరి యిద్దరికి కూడా యిదే శిక్ష వేయబడెను.

హాజీపూరులో ప్రజలమీద రు 90000 లు సమష్టి జుర్మానా వేయబడెను.

ఈ అల్లరులవల్ల యిదివరకు మూసివేయబడిన పోలీసుస్టేషనులన్నీ మళ్లీ తెరవబడెను.

హత్యలు చేసినందుకు అరెస్టులు

సీతమర్హి సబుడివిజనులో వుప్రిపోలీసు స్టేషను ప్రాంతంలో జరిగిన అల్లరులలో సబుడివిజనులు ఆఫీసరును, పోలీసు యిన్‌స్పెక్టరును జమాదారును కొందరు హత్యచేశారు. మినపూరు పోలీసు సబుయిన్‌స్పెక్టరు బతికివుండగానే అతనిని తగులబెట్టి చంపేశారు. ఈ హత్యలతో సంబంధం కలవారిని చాలామందిని అరెస్టుచేశారు.

కలకత్తాలో యిళ్లసోదాలు

కలకత్తాలో నేడు 4 యిళ్లను సోదాచేశారు. యిద్దరిని అరెస్టు చేశారు.

డక్కాలో జాడీనుమీద వదలుట

అపాయకరములైన ఆయుధములను ధరించి దొమ్మిచేసిన జట్టులో చేరినందుకు అరెస్టుచేయబడిన అబిర్పుర గ్రామస్థుడు మణీంద్రచంద్ర చక్రవర్తిగారిని రు. 10000 లకుజామీనుమీద ఢక్కాజిల్లా మేజస్ట్రేటు వదిలాడు.

కేసు కొట్టివేయుట

నవాబుపూరు పోస్టాఫీసులో దోపిడిచేసినందుకు మఖనుచంద్ర సర్కారుగారి మీద కేసుచేయబడెను. నిన్న విచారణ జరిగింది. ఢక్కాజిల్లా మేజస్ట్రేటు కేసు కొట్టివేశాడు.

మైమెన్సింగులో శిక్షలు

పూరేగింపుజరిపినందుకు ప్లీడరు కైలేంద్రనాథముజుందార్, సుధేందుకుమార ముజుందార్, సుధేంద్రరేగార్లకు యిక్కడి మేజస్ట్రేటు అరేసి నెలలు కఠిన శిక్షలు వేశాడు.

దోపిడి-తుపాకులను కాల్చుట

ఈనెల 2 తేదీని అతర్బాలీకి చేరువనున్న రాయిరు బాజరులో వక గుంపువారు వక గొప్పటోపీలమార్కెటులో చొరబడ్డారు. రైల్వేస్టేషనువారున్ను జమీందారు మనుష్యులున్ను వెంటనే అక్కడికి వచ్చి వారిని తరిమేశారు. తుపాకులను కాల్చుటవల్ల దోపిడిగాండ్రసంపులో ఒకడు చనిపోయాడు. మరి చాలామందికి గాయాలు తగిలాయి. అతర్బాలీలో అరెస్టు చేయబడిన 100 మందిని యీవాళ మైమన్సింగు తీసుకొచ్చారు.

జెస్సూరులో అరెస్టు

బెంగాలు రాష్ట్రీయ కాంగ్రెసు సంఘ సభ్యుడైన ఒకనిని జెస్సూరులో అరెస్టుచేసి జయిలుకు పంపించారు. అతనియింటిని కాంగ్రెసు కార్యాలయమును సోదాచేశారు.

నవాబుగంజి విద్యార్థులకేసు విచారణ

గతనెల 17 వ తేదీని చాలామంది విద్యార్థులున్ను యితరులున్ను పూరేగింపుతో నవాబుగంజి పైస్కూలువద్దకు వచ్చారు. రెండు కాంగ్రెసు జెండాలు నక్కడ నిలిపారు. పోలీసువారు వచ్చి 10 మంది విద్యార్థులను అరెస్టుచేసి వారిమీద కేసుచేశారు. ఈవాళ విచారణ జరిగింది మేజస్ట్రేటు వారు దరిమీదా సేరాలను మోపాడు.

సాండ్విపుదీవిలో అరెస్టులు

నౌకాఖాలి, అక్టోబరు 3:—

ఇక్కడ యిద్దరు కాంగ్రెసు వర్కరులను అరెస్టు చేశారు. వీరు సెక్యూరిటీ ఖైదీలని నిర్ణయించి డిటెయిను చేశారు.

మద్రాసులో ఆంధ్రవిజ్ఞాన పరిషత్ స్థాపన

మద్రాసు, అక్టోబరు 2:—

మదరాసునగరమందలి ఆంధ్రప్రముఖులు కొందరు సెప్టెంబరు 27 వ తేది సాయంకాలము సౌత్ యిండియన్ అస్లటిక్ అసోసియేషను సభాభవనమునందు శ్రీయుతులు పి. జి. కృష్ణమూర్తిగారి అధ్యక్షతక్రింద సమావేశమై, ఆంధ్రుల సంగీత సాహిత్య చిత్రకళాది విషయములను పెంపొందజేయుటకుగాను 'ఆంధ్రవిజ్ఞానసమితి' అనే విజ్ఞాన కేంద్రమును నెలకొల్పుటకు నిశ్చయించుకొనిరి.

నెలపాడువై సాముదాయిక పన్ను

మదరాసు, అక్టోబరు 4:—

గుంటూరుజిల్లాలో నెలపాడు గ్రామవాసులు దేశరక్షణకు విరుద్ధమగుకార్యములు చేయుచు, నేరస్థులనుపట్టుకొనుటకు తోడ్పడకుండా యున్నందున, ప్రభుత్వమువారు రూ 2,500లు గ్రామస్థులందరిపై సాముదాయికపన్ను విధించిరి.

ఉద్యోగుల మార్పు

మద్రాసు, అక్టోబరు 4:—

వి. ఆర్. రంగనాథంగారు జిల్లా విద్యాశాఖాధికారి, గుంటూరు డివిజనలు ఇనస్పెక్టరుగ నియమింపబడిరి.

ఎస్. నరసింహయ్యంగారు, ప్రెసిడెన్సీ కాలేజీ అసిస్టెంటు ప్రొఫెసరు రాజమండ్రి ట్రెయినింగు కాలేజి ఇంగ్లీషు లెక్చరరుగ నియమింపబడిరి.

కె. వైద్యనాథనుగారు గుంటూరు తాశీల్దారు, ఆ జిల్లాలో తాత్కాలికంగా డిప్టీ కలక్టరుగ నియమింపబడిరి. అక్కడున్న డిప్టీ కలక్టరు కె. కేశవరావునాయుడుగారు బళ్లారిట్రెజరీ డిప్టీకలక్టరుగ నియమింపబడిరి

నిమ్నజాతుల సలహాసంఘం

మద్రాసు, అక్టోబరు 4:—

మదరాసురాష్ట్ర నిమ్నజాతుల సలహా సంఘమును ప్రభుత్వంవారు పునరుద్ధరించి, యీ దినువారిని సభ్యులుగ 1943 ఆగస్టు 26 వరకు నియమించిరి:—

ఆర్. సూర్యనారాయణ, బి. బ, ఆర్. శ్రీనివాసను, రా. బ., ఎం. సి. రాజా, రెవ. హెచ్. ఎ. పాస్లీ, జి. రామచంద్రరావు (కుడివాడ), బి బ. వి. భాష్యయ్యంగారు.

కోయంబుతూరు గవర్నమెంటు పండ్ల పరిశోధనశాలయందు పండ్లను నిల్వచేసియుంచే పరిశ్రమకై ఈవత్సరం రు. 34,700 ఖర్చును ప్రభుత్వంవారు మంజూరుచేసిరి.

గోదావరిజిల్లా సరిహద్దుల మార్పు

మద్రాసు, అక్టోబరు 3:—

తూర్పుగోదావరి ఏజెన్సీ జిల్లానుండి పోలవరం రెవెన్యూ తాలూకాను 1942 అక్టోబరు 1 నుండి తొలగించి, పడమటి గోదావరిజిల్లాలో కలుపుచు మదరాసు ప్రభుత్వంవారు ప్రత్యేకగజిటు ప్రకటనగావించిరి.

నూజివీడు రెవెన్యూతాలూకాను తూర్పుగోదావరిలో చేర్చిరి.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, అక్టోబరు 5:—		12-30 గం.
సవరను 1-కి	(టోకుధర)	43-6-0
సవరను 1-కి	(చిల్లరధర)	43-8-0
పెట్లా బంగారు	(తులం)	58-2-0
గోల్డుమూసా తులము 1-కి		57-10-0
సీమవెండి తులము 100-కి	(రెడి)	96-0-0
బారు వెండి ,,	(వాయి)	
వెండి తులం	1-కి	0-15-6

టపాసంచుల దోపిడి

హుబ్లీ, అక్టోబరు 3:—

నిన్నను సంపనువందుకున్న నరగుండు కున్న మధ్యను 10 మంది దోపిడిగాండ్రు ఆయుధాలను ధరించివచ్చి ఒక మోటారు వానను ఆపేశారు. దానిలోవున్న టపాసంచులను పట్టుకొని పారిపోయారు. వానులోని ప్రయాణికులను దొంగలు బాధించలేదు.

రెడుషర్టుదళంవారి పూరేగింపు

పెషావరు, అక్టోబర్ 4:—

ఈవాళ సాయంకాలం పెషావరులో సాహిబానుమంది రెడుషర్టుల గొప్ప పూరేగింపు బయలుదేరింది. ముఖ్య వీధులనుండా నాగాకుమండీకివెళ్లి అక్కడితో ముగిసింది. ఖాను అబ్దులు గఫూరుఖానుగారు సద్దాగయాబుకేంద్రంలో వున్నందున ఆయన దీనిలో పాల్గొనలేదు. డాక్టరు ఖాను సాహెబు, ఖాను అలీసులు ఖాను, భాజీ అతుల్లాఖాను మొదలైన సుప్రసిద్ధ రెడుషర్టు నాయకులందరున్ను తమ దర్జాలకు తగిన ఎర్రచొక్కాలు యూనిఫారములను తొడిగి పూరేగింపుకు అగ్రభాగమున నిలిచారు. దారిలో చాలాచోట్ల పూరేగింపు ఆగింది. ఆ తావులలో ఖానుసాహెబుగారు వుపన్యాసాలను చేశారు. కొందరు పాటలను పాడారు. ఊరేగింపులో రెడుషర్టు యూనిఫారములను తొడుకొన్న వలంటీరులు మొత్తం 400 మంది వున్నారు.

గుఱ్ఱం మార్కు
అహ్మదాంజనము
బాధపడుచున్న మానవకోటికి అమూల్యదాయకమైనది.

అరుదైన ఆరేబియాదేశపు రహస్యం. సత్యం, తత్వజ్ఞానంతో నిబిడీకృతమైంది. ఒక్కమోతాదుతో మీకు దాని శక్తిసామర్థ్యాలు తెలుస్తవి. దీనిని వాడి లాభం పొందండి.

AHMEDANJAN DEPOT,
BEZWADA.
అహ్మదాంజన్ డిపో, బెజవాడ.

రొమ్ము బాధలను పోగొట్టుకొనుము

మీకు పడిశము సులభముగా పట్టునా? దగ్గు, ఊపిరితిత్తులను క్షీణింపజేయు పురాణవ్యాధిచే బాధపడుచుండిరా? అట్లయిన, క్రిమిసంహారిణియగు పెప్సుబిళ్లలను సేవించి అమోఘముగా గుణమును పొందుడు.

పెప్సు మీనోటిలో కరిగి ఔషధసారమును పుట్టించును. అది మీ ఊపిరితో కలసి ఊపిరితిత్తులలోనికి పోవును. ఈవిధముగా పెప్సు అపాయకరమైన క్రిములను చంపి, మంట, రక్తము కూడుకొనుట మొదలగువాటిని తగ్గించి, దగ్గులు, శ్వాసములు, గొంతుబాధలను నయము చేయును.

రొమ్ముపడిశము, ఉబ్బసము, ఇన్ఫ్లూయంజాసకూడ తగ్గించును. మందులవర్తకులందరు పెప్సును రు 1/-కి అమ్ముదురు. ఏజంటులు:-మెసర్సు. దాదా & కో., పి టి. మద్రాసు.

పెప్సును సేవింపుడు.

PEPS
విమనివారకమగు ఆఘ్రాణ గుళికలు.

—: విలాసమార్పు :—
పి. వి. రాజన్ & కంపెనీ,
మదరాసు నళ్యం & R. S. సుగంధ ముక్కపొడి
తయారుచేయువారు
నెం. 10, అరుణాచలరెడ్డి వీధి,
అరక్కోణం N. A. Dt.
ఈ విలాసమునకు జాబు వ్రాయుటకు కోరుతున్నాము.

యుద్ధం—మీ భవిష్యత్తు

భవిష్యత్ జీవితంలో ఏనాటి కానాడు బహు మార్పులు కనుపిస్తున్నాయి. అవి ఎవరెవరికి ఎలా వర్తిస్తాయో తెలిసికోవలసిన అవసరం ప్రతివారికీ వుంది.

సంవత్సర ఫలితం నెలవారీగా రు. 2-8-0; 5 సంవత్సరములకు నెలవారీగా రు. 7-8-0; పూర్తి జీవితం. (అనేక హంశములతో) రు. 15-0-0. మరా:-జననతేదీ, టైము లేక జాతకం పంపవలెను. ఆర్డరుతో పూర్తిసొమ్ము పంపవలెను.

పురుషోత్తమాచారియర్ "రవి జ్యోతిష్ నిలయం" నర్సాపురం, కృష్ణాజిల్లా.

ప్రాణరక్షణకు
భీమా
భీమాకు
హిందుస్థాన్ మ్యూచుయల్
ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
మచిలీపట్టణము
వారికి దరఖాస్తు చేయుండి!
మామూలు పురజనుల కందరికీ, యుద్ధ సమయములో ప్రాణాపాయ బాధ్యత వహించగలదు.
అన్నిజిల్లాలలోను చురుకుగా పనిచేయగల యేజెంట్లు కావలెను.
వివరములకు:—
తల్లాప్రగడ రామారావు,
జనరల్ మేనేజరు.

ఈశ్వర్సు
గనోక్వెల్
అన్ని సెగలను తగ్గించును. 24 గంటలలో గుణము. పత్యంలేదు.
రత్నపురుషలేహ్యం
నూరుసంవత్సరములనుండి ప్రసిద్ధికెక్కినది. బలము, రక్తము, వీర్యవృద్ధిచేయును.
నకలు మందులు చూచి మోసపోకుడు.
"ఈశ్వర్సు" మరువకుడు. అన్నిషాపులలో దొరకును.
ఈశ్వర ఫార్మసీ, పి. బి. 127, మద్రాసు.

కౌశిర్
అన్నివిధములగు దగ్గులు, ఉబ్బసము, ఆయాసము మొదలగు అన్ని శ్లేష్మవ్యాధులకు అమోఘముగ పనిచేయును.
అన్నిచోట్ల దొరకును.
క్షీరసముద్రం ఫార్మసీ, రాజమండ్రి.

బర్మా ప్రభుత్వము.
రైల్వే డిపార్టుమెంటు
బర్మా రైల్వేలపై క్లెయిములు

ఇందుమూలంగా తెలియజేయునదేమనగా, బర్మా ఖాళీచేయక పూర్వము బర్మా రైల్వేలకు, సరఫరాచేసిన సరకులకు, చేసినపనికి, చేసిన సర్వీసులకు, లేక స్వంతదారుని పూచీపై గాకుండా రవాణాచేసిన కోచింగు కాలేజికి, లేక గుడ్సు ట్రాఫిక్కుకు సంబంధించిన బిల్లులు చెల్లింపబడక ఎవరికైన వ్యక్తులకు గాని ఫరములకు గాని కంట్రాక్టర్లకు గాని బాకీ యున్నయెడల సదరు క్లెయిములన్నియు 1942 సం॥ అక్టోబరు 31-వ తేదీ లోపుగా బర్మా రైల్వే అకౌంట్ల కంట్రోలరు, టెలిగ్రాఫ్ బిల్డింగు, సిమ్లాకు, దాఖలు చేసుకొనవలెను.

2 ప్రతి క్లెయిముతో, సాధ్యమైనంతవరకు, ఒరిజనల్సు, లేక బిల్లుల డూప్లికేటు కాపీలు, పర్చేజి ఆర్డర్లు, డెలివరీ నోట్సు, సరకులు, పార్సిలు, లేక లగేజి రసీదులు, బిల్సు ఆఫ్ లేడింగ్, అగ్రిమెంటులు జతపర్చవలెను.

3. ఇదివరకే క్లెయిములు దాఖలుచేసుకుని, అవి అందినట్లు రసీదులు వచ్చిన వారు తిరిగి దాఖలు చేసుకొన నక్కరలేదు.

సిమ్లా 22-9-1942 } సెక్రెటరీ, బర్మా ప్రభుత్వము, రైల్వేశాఖ, సిమ్లా.

శివన్ అండ్ కో., తణుకు
ప్రపంచఖ్యాతిగల 4 ఔషధములను అందరికిని అందుబాటులో నుండునట్లు ధరలు చాల తగ్గించినాము.
చిన్న సీసా రు. 0-9-0 మాత్రమే.
ఉబ్బసము, హిస్టీరియా, అతిమూత్రము మధుమేహము, గనోరియా అను సెగ వ్యాధి, శుక్లనష్టము వగైరా వాటికి నిశ్చయముగా వెంటనే గుణమిచ్చును.

FREE
RADIUM CHEMICAL GOLD
Wanted Agents every where. Particulars Free.
Persons willing to have a Sample Set containing 6 Tolas R.C. gold 2 Ear rings, 2, Bangles 2, Rings must send -/9/ Stamp or M. O. in advance for Packing & Postage.
ALLIED TRADERS P.B. No. 261 LAHORE

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street Madras.